(బొడిగె ఉగ్రగౌడ విరచితం)

# అతిరూపవతి

## యక్షగానం

కూర్పు, సంపాదకులు

డా॥ అక్కెనపల్లి వెంకట్‌రాంరెడ్డి

# అతిరూపవతి

**యక్షగానం**

**బొడిగె ఉగ్రగౌడ విరచితం**

**తేది : 09/10/1997**

శుక్లాంబరధరం విష్ణుం
శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్
సర్వ విఘ్నోపశాంతయే

## ఓం అతిరూపవతి

## అపురూపమైన అతి రూపవతి యక్షగానం

- ప్రొఫెసర్ ననుమాస స్వామి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కూడా తెలుగు యక్షగానాలు ఆదరణ లభిస్తూనే వచ్చింది. మన రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ తరఫున చిత్ర పటం కథలతోపాటు చిందుయక్షగానం లాంటి వృత్తి పురాణాల ప్రదర్శనలను ప్రోత్స హించింది. అంతేగాదు రాష్ట్ర ప్రభుత్వం 2018లో చిందు యక్షగాన కళాకారుడు గడ్డం కిష్టయ్యకు, 2020లో కూనపులి పురాణం రమేష్ కళాకారులకు అవార్డులనిచ్చి సత్కరించింది. తెలంగాణ ప్రజలు ఆదరించడంవల్లే మొన్నటిదాకా జానపద కవులు యక్షగానాలు రచించుకొంటూ వచ్చారు. అందులో అందెవేసిన చేయి బొడిగె ఉగ్రగౌడదని అని చెప్పక తప్పదు. '**నానృషి కురుతే కావ్యం**' అన్నారు అలంకారికులు. నల్గొండ జిల్లాలో పుట్టిన బుడిగె ఉగ్రగౌడ ఋషి కాదు. అట్లని విద్యావంతుడుకూడా కాదు. సృజన శక్తి, భావనాబలం పుష్కలంగా ఉన్న కవి. యక్షగాన ప్రదర్శనల్లో కథానాయక పాత్రలు ధరించి పురాణాలను రక్తి కట్టించేవాడు. ఈ అతి రూపవతి యక్షగానాన్ని 60 ఏండ్ల క్రితం రచించి ప్రదర్శించాడు. ఆయన శతాధిక యక్షగాన రచయిత. తెలంగాణలో చెర్విరాలభాగయ్య తర్వాత చెప్పుకొనే తెలంగాణ రచయిత బొడిగె ఉగ్రగౌడ.

సామాన్యంగా ఆట, పాటరాని జానపదుడు ఉండడు. పల్లెలు జానపద కళలకు పట్టుకొమ్మలు. జిజ్ఞాసను బట్టి సృజనను పండించడం శక్తి పరులకే సాధ్యం. అలాంటి కోవకు చెందినవాడు బొడిగె ఉగ్రగౌడ. ఊరు నల్గొండ జిల్లాలోని ఎర్రబెల్లి. కల్లు గీత వృత్తి సామాజిక వర్గంలో పుట్టాడు. చదువు అంతంతమాత్రమే. 18 ఏండ్ల వయస్సులో యక్షగాన ప్రదర్శనల్లో పాల్గొంటూ వచ్చేవాడు. ఇలా 20 ఏండ్లు అనుభవం సంపాదించుకొన్న తర్వాత యక్షగానాలు రాయడం, కథానాయకుడై ఆ ప్రదర్శనలో నటించడం అలవాటు చేసుకొన్నాడు.ఆ విధంగా ఇప్పటి (2021) వరకు 100కు పైగా యక్షగాన

రచనలు చేశాడు. జాంబ పురాణం, కాటమరాజు, కంఠమహేశ్వర చరిత్ర, నెల్లూరి యుద్ధం (రెండు భాగాలు) అతి రూపవతి (1997)లాంటి యక్షగానాలు అనేకం ఉన్నాయి. అదే నల్గొండ జిల్లాలో అంబేద రాజ వీరప్ప అనే యక్షగాన రచయిత కంఠ మహేశ్వర యక్షగానం రాశారు.

బొడిగె ఉగ్రగౌడ కవి యక్షగాన ప్రక్రియలో రచించిన పురాణం అతి రూపవతి. ఆమె పాతి వ్రత్యాన్నినిరూపిం చేందుకే అరుదైన ఘట్టాలను దీనిలో సృష్టించబడ్డాయి. ఇందులో అద్భుత కల్పనలు, మాయలు కూడా పురాణ కథా ఇతివృత్తాన్నిదేదీప్యమానం చేస్తాయి. పరిమితమైన సన్నివేశాలతో, సంభాషణలతో కథ బాగా రక్తికడుతుంది. ఈ యక్ష గాన ప్రదర్శన ప్రారంభంనుండే ప్రేక్షకులలోఉత్కంఠనునింపి కథాంతవరకు రసానందాన్ని కలిగిస్తుంది. సాహిత్యమంతా తెలంగాణ మాండలికంలో సాగినప్పటికీ యక్షగాన దరువులు ప్రేక్షకుల హృదయాల్నిఉరకలు వేయిస్తాయి. రచయిత సంధి మాటలు యక్షగానప్రదర్శనకు జీవం పోస్తాయి.

**పురాణ కథాంశం :**

చంద్రగిరినేలే గంధేశ్వరరాజు ఆయన భార్య రత్నావతి. ఆ దంపతులకు కలిగిన కుమారుడు 'రూపవంతుడు'. మహేంద్రగిరి నేలే మహేంద్రరాజు. ఆయన భార్య హంసవతి. ఆ రాజదంపతులకు కలిగిన కుమార్తె 'అతి రూపవతి'. ఐతే రూపవంతుడు అతి రూపవతి వివాహం జరిగిన తర్వాత అసామాన్యంగా కథ మలుపు తిరుగుతుంది. దేవలోకంనుండి పద్మావతి రూపవంతుడి మీద మనసుపడి ఎత్తుకు పోతుంది. కథా నాయకుని కోరిక మేరకు దేవకన్య రూపవంతుడితో అతి రూపవతికి సంభోగ జరుగేట్టు చూస్తుంది. మగడు లేకుండా మగువ నెల తప్పిన కారణంగా రాజు రూపవతిని అడవుల పాలుజేస్తాడు. అక్కడ ఆమెను ఒక భోగం స్త్రీ కాపాడి చేర దీస్తుంది. రూపవతి ప్రసవంలో కుమారునికంటే, ఆ వేశ్య కన్నుతెరువని పసిగుడ్డును చంపి రమ్మని మంత్రసానితో పంపిస్తుంది. చంటివాణ్ణి చంపలేక ఆమె ఒక పుట్టమీద బాలున్నిపడేస్తుంది. అందులోని నాగేంద్రుదు ఆ పసివాణ్ణి కాళికాదేవి

గుడి లోకి చేరవేస్తాడు. చంద్రగిరి రాజు కాళికాలయం వెళ్ళినప్పుడు అక్కడున్న బాలున్ని ఎత్తుకొని రాజ్యానికి తెచ్చుకొని, మధన శేఖరుడని పేరు పెడ్తాడు. వాడు పెరిగి పెద్దవాడయిన తర్వాత తన తల్లిదండ్రు లెవరని రాజుని అడుగుతాడు. ఆయన జరిగిన కథంతా చెప్తాడు. అప్పుడు కన్న తల్లిని వేశ్య చెరనుండి తొలగించి, దేవకన్యను మెప్పించి తండ్రి చెర తప్పించి ఇద్దరినీ రాజ్యానికి తీసుకువచ్చికాపురం నిలబెడతాడు. అద్భుతమంతా దేవకన్య మాయాచేష్టలతోనే ఈ అతి రూపవతి కథలో అద్భుతమైన సృజనగా చెప్పాలి.

**గోండీ పురాణ కథకు కుదుట పుట్టింది :**

గోండీ వంశోద్భవానికి కారణమైన రూపాదేవి కథతో ఈ అతి రూపవతి కథకు దగ్గరి పోలికలున్నాయి. గోండు పురాణంలో '**రంభ-రంపాల**' జీవితంలో ప్రవేశించిన దేవకన్య కథానాయకుణ్ణే ఎత్తుకుపోయిన చేష్టలే ఈ '**అతి రూపవతి**' పురాణములోనూ యధాతదంగా కనిపిస్తాయి. రెండింటిలోని కథానాయకుల కోరికలమేరకు దేవకన్యలు ఇద్దరినీ వారి భార్యలతో కలుపుతారు. కొంతకాలానికి ఇద్దరు కథానాయికలు గర్భవతులవుతారు, ఇద్దరు కూడా కొడుకులని కంటారు. ఆ కొడుకులు తల్లి తండ్రులను దేవకన్యల చెరనుండీ విడిపించడం అంతా సహజ పోలికలనే తలపిస్తాయి. ఐతే, గోండ్ పురాణంలో కనిపించే వీరత్వం,సాహిత్య సృజన,సంభాషణలు అతి రూపావతిలో లేక పోయినప్పటికీ కథా బలం పుష్కలంగాఉంది. ఈ పురాగాథను లోతుగా పరిశీలిస్తే అతి రూపవతి వంద సంవత్సరాల క్రితం వచ్చిన రూపాల దేవి కథకు కుదుట పుట్టిందనే భావన పుడుతుంది.

**సరస సాహిత్యం, వరస దరువులు :**

అతి రూపవతి యక్షగానంలోని సాహిత్యమంతా సరస సాహిత్యమే నని చెప్పాలి. సరస సాహిత్యానికి తోడు వరస దరువులు ప్రేక్షకుల్ని రసానందంలో ముంచేస్తాయి. దర్వుల్లో ఆటతాళంతో యక్షగానప్రదర్శన మొదలవు తుంది. రత్నావతి ప్రవేశమే జంపేనా తాళంలో రక్తి కట్టిస్తుంది. అతి రూపవతి ఆదితాళంలో ప్రవేశపెడతాడు. దేవా కన్య రూపవంతుణ్ణి

ఎత్తుకు పోయినప్పుడు శోకవళి దర్వులో కంటనీరు పెట్టిస్తాడు. అలాగే రూపవతి అడవిలో నడిపిస్తున్నప్పుడు జల్వా రాగతాళాల్లో విషాదం గుండెను బరువెక్కిస్తుంది. సంవాదాలు లాజిక్ గా సాగిపోతాయి. అంతేనా అంటే యక్షగానంలోని గీతాలు జోలపాటలు ప్రేక్షకుల మనస్సులను అలరిస్తాయి. జానపద కవులు దృష్టాంతాలతో సృజనచేసి, రూపకంలోని సాహిత్యాన్ని పదునెక్కిస్తారు. అలాంటి కవులకు సాటివచ్చే జానపద కవి ఈ ఉగ్రకవి. దేవా కన్య రూపవంతుణ్ణి ఎత్తుకు పోయిన సన్నివేశంలో దరువులు అదిరి పోయాయి గమనించండి.

పద్మావతి : నేను మారుని బారికి తాళ మరికేళి గూడుమా

రూపవంతు : నా సతిని గాదని వేరే సతిని ముట్టబోను

పద్మావతి : నీ రూపవతి నీవు చీడలేవు ..

రూపవంతు : సతి పతులనిట్ల ఎడ బాప ధర్మంబా

పాపిదానవమ్మా ఓర్వక దెచ్చితివమ్మా

పద్మావతి : నోరు మూసుకో గోడకు బల్లవలే నుండు వారి.

ఈ సంవాదంతో సహజ ధోరణిలో పల్లె పడుచులు యువకులను నిందించినట్టుగానే కనిపిస్తోంది. తప్పు జరిగినప్పుడు ఎవరెట్లా మాట్లాడుతారో ఈ సంవాదంలో స్పష్టంగా కనిపిస్తోంది.

గంధేశ్వరరాజు : నమ్మరాదు స్త్రీల మాట నయముగా నిటు బల్కుట

అతి రూపవతి : కంపలో పడ్డట్టి కాకి నైతిని నేను

గంధేశ్వరరాజు : తేనే నాకీయు నీళ్లు తాగిన విధంబాయే

తెలంగాణ పలుకుబడులతోపాటు స్త్రీల శీలాలకున్న అల్ప భావం వెల్లడౌతోంది. అలాగే రూపవంతుడు పద్మావతితో జరిగిన సంవాదం కామాతురాణాం న సిగ్గు,న లజ్జలా కనిపిస్తోంది.

పద్మావతి : మారుని బారికొరవ సుమా పొందుకు ఇటు రమ్ము

రూపవంతుడు : పొందు జేయుటకు నీతో పొలఉతి ఒప్పుకుంటే

పాలబుగ్గలేదంటే చెంపలు ముద్దు అవు భామా

పద్మావతి : చెంప నిచ్చెదను నోట నడిమిపట్టురాజా

రూపవంతుడు : నేను రూపవతి జూచి నెలతారో వచ్చేదా

అంటూ యువరాజు దేవకన్యను ఒపించాలని చూశాడు అది ఫలించింది. ఇక అలాగే చెలియ ఆమెను అడుగుతుంది.

చెలియా : పతిలేని గర్భంబు పరంగా నీ కేతులాయె

రూపవతి : ఎక్కడి గర్భంబు ఎక్కడి మాయనే
పుట్టరాని జన్మ పుట్టితి పృథ్విలో

ఇంతలో మామ రూపవతి పిలిపించి ఏడంతస్తుల మేడలో ఉన్న దానివి గర్భం ఎలా ధరించావని పురుష గొంతుతో అడుగుతాడు. దేవ కన్య మాయ తెలుసుకోలేని రూపవతి ఏమీ చెప్పలేక పోయింది.

గంధేశ్వర : నా సుతుడు లేదాయె గర్భంబు ఎతులాయె

రూపవతి : నిద్రలోనుండగా సవతి ఎవ్వరో తీసుకువెళ్లే

మంత్రి : కత్తి వైరాలు చుట్టును కావలి యుండిరి

చెలి : వర పురుషు లెవరైనా పరగా వచ్చిరాదయా

రూపవతి : వేరే పురుషుని ముఖము చెలియా నా కెందుకే

గంధేశ్వర : కొడుకు బొయినంక కోడలువుంది ఏమి
ఖదర్ లేఖను వన్నెకు తగ్గ పని నేర్చినావు
నీ తల బోయేడు గడియ త్వరిత గతిని వచ్చు'

అంటూ సాగే ఈ త్రిముఖ సంవాదంతో సంభాషణలు హోరెత్తిస్తుంటాయి. ప్రేక్షకులకు ఉత్కంఠ రేపుతాయి. స్త్రీ శీల పరీక్షలా మాటల్లో సాగించాడు కవి. సన్నివేశంకూడా అతి సామాన్యంగా కుదిరింది.

ఈ విధంగా అతి రూపవతి యక్షగాన రచన దర్వుల్లోనూ, సం భాషణల్లోనూ, భాషలోనూ ఉత్తమంగానే కనిపిస్తోంది. 1997లో రచించిన ఈ యక్షగానం 2007వరకు 50 ప్రదర్శనలు జరిగాయని కవి చెప్పారు.

శతాధిక యక్షగాన కవి బొడిగె ఉగ్రగౌడ ను ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖ 2012లో నిర్వహించిన సదస్సుకు ఆహ్వానించి

గౌరవించింది. ఆనాడు ఆయన యక్షగాన రచనానుభవాల్ని యూనివర్సిటీ పరిశోధకులకు పంచి జానపద కళల మీద గొప్ప అవగాహన కల్పించారు. నేను ఆంధ్ర ప్రభలో, వార్తా పత్రికల్లో ధారావాహికాలను నిర్వహించేప్పుడు ఉగ్రగౌడ్ యక్షగానాలు కాటమరాజు కథ, నెల్లూరి యుద్ధం (రెండు భాగాలు) పాఠకులకు పరిచయం చేశాను. ఇప్పుడు తెలుగు పరిశోధకుడు డా. వెంకట్రాంరెడ్డి '**అతి రూపవతి**' యక్షగానాన్ని అచ్చువేస్తున్నాడు. ఉగ్రగౌడ యక్షగానాలు మరికొన్నింటిని అచ్చువేసి తెలంగాణ యక్షగాన రచనలనీ వెలుగులోకి తెస్తామనడం అభినందనీయం.

తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కళా రూపాలకు ఆదరణ బాగానే లభించింది. పల్లెటూళ్ళో ఇప్పటికీ యక్షగానాలను ప్రజలు ఆదరిస్తూనే ఉన్నారు. ఉగ్రగౌడ రచనలు వెలుగు చూడ్డానికి డా. వెంకట్రాం రెడ్డి కృషి ఎంతో ఉంది. మౌఖిక రూపంనుండి లిఖిత రూపంలోకి వస్తున్నఅతి రూపవతి గ్రంథానికి స్వాగతం.

మీ...
**ప్రొఫెసర్ నసుమాస స్వామి**
వృత్తి పురాణ పరిశోధకుడు

# అతిరూపవతి-అపురూప గ్రంథం

**- కాకునూరి**

యక్షుడు అంటే ఒక దేవతా స్వరూపం. యక్ష, గరుడ, గంధర్వ, కిన్నెరాదులలో సప్తవిధ దేవతా స్వరూపాలలో గానవిద్యలో నైపుణ్యం కలవారు యక్షకిన్నెరులు. దేవయోని విశేషమని సూర్యరాయాంధ్ర వివరణ. సామాన్యంగా యక్షశబ్దాన్ని కుబేరునకు ప్రత్యామ్నాయంగా వినియోగించడమూ కద్దు. యక్షగాన మంటే పూర్వకాలంలో సామాన్య జనరంజకానికై నటులు అభినయంతో పాడెడి రగడ భేదములు గల పురాణతాథ. యక్షులకు నిలయం మఱ్ఱిచెట్టు. యక్షమంటే పిశాచమనే అర్థం కూడా ఉంది.

**విద్యాధరోప్సరో యక్ష రక్షో గంధర్వ కింసరాః**
**పిశాచో గుహ్యకస్సిద్ధో భూతోమీ దేవయోనయః**

అని అమరకోశ వివరణ. కాళిదాస మహాకవి విరచిత మేఘదూత మహాకావ్యం విరహంతో బాధపడి, తన ఇల్లాలికి సందేశం పంపిన యక్షుడి గాథ. మహాకవి అతడిని గుహ్యకుడని కూడా సంబోధించాడు. యక్షగానమంటే నాటక వికాసానికి పూర్వం పల్లెజనులకు ధర్మబోధచేసే నిమిత్తంతోపాటుగా జనరంజకమైన ఆహ్లాదకరమైన కళారూపమని నైఘూందీకార్థంగా మనం భావించాలి. పూర్తి యక్ష నియమాలతో వెలువడిన తొలి రచన సుగ్రీవ విజయమని నేటికీ విమర్శకులు నిర్ణయిస్తున్నారు. దైవరూప యక్షులు గానం చేసే రాత్రి యక్షరాత్రి. వారి ఆటపాటలతో ఉన్న కళారూపం యక్షగానం. ఇదే క్రమంగా వీధి భాగవతంగా, చిందుభాగవతంగా బయలాటగా ప్రసిద్ధం.

నేటికాలానికి అపురూపమై, క్రమంగా అదృశ్యమవుతున్న కళారూపం యక్షగానం. ఈ అపురూప కళావిన్యాసాన్ని అక్షరబద్ధం చేసిన నాటి కవిపండితుల రచనలకు శ్రమతో వెలికితీసి, నేటితరానికి అందించాలన్న

బృహత్తర బాధ్యతను భుజానకెత్తుకున్న పండిత పరిశోధకుడు డా॥అక్కెనపల్లి వెంకట్‌రాంరెడ్డి. ఇతడి పరిశోధనలో వెలుగుచూస్తున్న ఆణిముత్యం యక్షగానం అపురూపవతి. ఈ రచనకు కర్త బొడిగె ఉగ్రగౌడ.

చంద్రగిరి రాజ్యాన్ని పాలించే గంధేశ్వర రాజు ఇల్లాలి పేరు రత్నవతి. ఈ కథను మనకు వినిపిస్తున్న కర్త యెర్రంబెల్లి గ్రామ నివాసి ఉగ్రగౌడ. యెర్రంబెల్లి గ్రామంలో వెలసిన ఈశ్వర స్మరణతో రచన ప్రారంభమౌతుంది. గంధేశ్వర రత్నావతుల కుమారుడు రూపవంతుడు. మహేంద్రగిరిని పాలించే మహారాజు మహేంద్రుడు. అతని భార్య దాంసవతి, వారి కుమార్తె అతిరూపవతి. వీరి ప్రేమ, ప్రణయం, వివాహం, మాయలు, మంత్రాలు... జానపద అంశాలతో కవి అతి రమణీయంగా కథను నిర్మించాడు. శ్రావణ మాసంలో వచ్చే మంగళవారంనాడు స్త్రీలు నోచుకునే మంగళగౌరి కథ వంటి పోలికలు ఈ కథలో కనిపిస్తాయి. కల్పితమైన ఈ కథలో ఆశ్చర్యాలకు అద్భుతాలకు కొదవలేదు.

ఫోటో వంటి ఆంగ్లపదం వాడిన కారణంగా రచన నూతనమైనదని చెప్పాలి.

నేటి 'బాహుబలి' సినిమా కథ ఎంత ఆకర్షణీయమైనదో నాటి తరానికి ఈ కథ కూడా అంతే ఆశ్చర్యజనమైనదనాలి. యువతీయువకుల మనసులలో, తమకు జీవితభాగస్వామిగా వచ్చేవారు ఎలా ఉండాలో అనే కొన్ని కలలుంటాయి. ఆ కలలకు సాకారమైనవారు ఈ రాజకుమారి అతిరూపవతి, ఆ రాజకుమారుడు రూపవంతుడు.

ఆటా, పాటా, మాటా పుష్టిగా ఉన్న అత్యాకర్షణీయమైన ఇతివృత్తం ఉన్న యక్షగానమిది. భాష పాత్రోచితమైనది. కాలానుగుణమైనది. అక్కడక్కడ గ్రాంధిక వాసనలున్నా సరళ శిష్ట వ్యావహారికమనాలి. భోజనాదులను వర్ణించే

సమయంలో రూపవంతుడు కోరిన వంటకాలకు, పులిహోరను చేసినట్లు ఉండడం, జానపదుల భోజనప్రీతిని వర్ణిస్తుంది.

మొత్తం మీద నేటికాలపు యువతకు కావలసిన ఒక చక్కని సినిమా కథ ఇందులో దాగి ఉంది. దృశ్య శ్రవణ మాధ్యమాల విప్లవకాలంలో పూర్వపు రచనల స్మరణ కొద్దిగా ఇబ్బందికరమే కాని చదవటం ఆరంభిస్తేమటుకు, గ్రంథాన్ని ఎవరో నేలపైన ఉంచరు. ఇది నిజం. అద్భుతకథాంశ ఇతివృత్తంతో, ఆధునిక జీవనాన్ని స్మరిస్తూ ఉన్న ఈ రచనను సేకరించి ప్రచురిస్తున్న చిరంజీవి అక్కెనపల్లి వెంకట్‌రాంరెడ్డి పడిన శ్రమ ప్రశంసాపాత్రమైనది. నాటి రచనలో అక్షరాలను చదవడం ఒక కఠోర పరిశ్రమ. శ్రద్ధతో కూర్చి, సంపాదకత్వం వహించి ప్రచురిస్తున్న చిరంజీవి వెంకట్‌రాంరెడ్డి ధన్యజీవి. ఉగ్రగౌడ కవి సంపూర్ణ ఆశీర్వచనాలు ఈ చిరంజీవికి తప్పక లభిస్తాయి.

రచన చదివి, మీ ఊహాలోకాలలో అతిరూపవతిని సందర్శించగల అదృష్టం మీదే ! మరెందుకిక ఆలస్యం !! పుస్తకం మీ చేతిలో !!!

**కాకునూరి**


**డా॥ కాకునూరి సూర్యనారాయణ మూర్తి**

అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ

బి.జె.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హైదరాబాదు


ప్లవ జ్యేష్ఠ శుద్ధ ద్వాదశి
7 జూన్, 2021

* 13

---

* 13

### – రత్నవతి ప్రవేశం –

కం ॥ శ్రీ కర్పూర ధవళగాత్ర
ద్వారక సింహ సకల దలతును స్వామీ
సర్ప విభూషణ వినునే
నెర్పుడా మదిలోన దలతు । నిర్మల చరితా

### – తెర లోపల దర్వు ఆట –

1. శ్రీ రజిత నివాసా । శిందూప హృదయోల్లాస దేవాదేవా ।
పరివార గంభీర । యోచన నన్ను బ్రోవు । దేవాదేవా ।

2. సర్వరక్షక నన్ను । సాంతింపూ మ్రొక్కెదా దేవాదేవా ।
ఓ రవి చంద్ర దళనేత్ర । రమణీయ చరిత్ర దేవాదేవా ।

3. రవిచంద్రవందీ । దివిజనచందన ॥ దేవాదేవా ।
ఓ నందివాహన భూత । నామక జగదీశ దేవాదేవా ।

4. యా ధరణీ యెర్రంబెల్లి । గాసుడు కవిజేయా దేవాదేవా ।
మారసుందరుడు । మరి ఉగ్రగౌడింకా దేవాదేవా ।

### – రత్న కందం –

దర చెంద్రగిరి పట్నమేలేటి । నరనాథుని భార్యనమ్మా । నేను గుణశాలిన్ । తెర వెడలినాదు ముచ్చట । సరూగుణ వినిపింతేను । సభవారు వినగన్ ।

### – తెర వెళ్ళుట–దర్వు జంపె –

దేవినే రత్నవతి । దేవినే । దేవిని వినునే భావజచిల్కను । యావధీశునికి నే వనితను వినగదే ॥ దేవి ॥ కలికినే మరి ముంపు ముద్దు ॥ మెల్కనే । మతికుల సమ్మతి । మెల్గుచు నుండగ । ఈ

సమయంబునా । ఇట కరుదెంచితి దారానే । యెరుంబెల్లి కోరిని । మారసుందరి మరి ఉగ్ర గౌడింకా । కోరికల జేయుగా । జేరవచ్చితిసభకు ॥ దేవి ॥

**– ద్విపద –**

చెలియా వినవమ్మా । ఓ కొమ్మ చంద్రవదన సంగతంతను వినిపింతు । సంతసిల్లా ధరణీ చెంద్రగిరి పట్టణంబుమాదిధ । ఆ పట్టణంబేలె గంధేశ్వర మహారాజు భర్తగావలెనమ్మా । బాగుగానేడు। నాపేరు వినవమ్మా నామమొప్పగ నీవింక । రత్నవతి యందూరు । రమణీవేగా –

**– గంధేశ్వర మహారాజు ప్రవేశం –**

కం ॥ శ్రీ కైలాస నివాసా ।
పాకారివైమిరా వినుత పన్నగ భూషణ ।
లోకదీశ్వరా । ఈశ్వరా
నీకును మ్రొక్కుచుంటీని । నిర్మల చరితా

**– తెర లోపల ॥ దర్వు ఆట –**

రాజేంద్రుడేతెంచెను । గంధేశ్వరా । రాజేంద్రుడు వచ్చెనూ । రాజారాజా । మహారాజులు పొగడగ । ఈ సమయంబున ఈట కరుదెంచితీ ॥ రాజే ॥

2. మణి కిరీటము దాల్చియు । మెరియుచుండ మంచి భూషణంబులు । అవ్వరాముత్యం లింకా । హరములు గోబిల్ల । శిశువులు తన వెంటంచెరి వెంబడి రాగ ॥ రాజే ॥ ధరణీలో నుతి కెక్కినా। యెర్రంబెల్లి । పురంలో నివసించెద । మారసుందరుడు । మరి ఉగ్ర గౌడింకా । కోరి కవిజేయగ జారవస్తి సభకు ॥రా॥

**– తెరవెళ్ళుట ॥ దర్వు జంపె –**

రాజా । గంధేశ్వరమహా । రాజా । రాజా రాజా మహా । రాజులుపొగడగ । ఈ సమయంబున । ఈట కరుదెంచితీ ॥ రాజా ॥ శూరా । శత్రుల జనసంహారా । ధారుణి లోపల । ధీరుడనేనికా । లేరురా నాగురి వారలు । పృథివిలో ॥ రా ॥ వాసా । చెంద్రగిరి పట్నౖ వాసా । వాసా వాసులను । వాంఛతో । బ్రోచెటి । ధరణీ యెర్రంబెల్లి। ధీరతో వెలసిన ॥ రాజా ॥

వినరోరి ద్వారక । విషదంబుగాను । కనరోరి నా పూర్వకథను వేగా । నా పట్టణం పేరు । నామముతో వినుమింక చెంద్రగిరి పట్టణంబు। జనులు జూడు నా సతి రత్నవతి । నయముగా వినుమింక ధరణీ యెర్రంబెల్లి । దాముని దలుతు ।

**– సభజేయుట । దర్వు ఆట –**

సభజేయుదా మిప్పుడు । మంత్రివరా ॥ స ॥ సభజేయుదా మింక । సభికులందరు మెచ్చ మిభ రాజావరులింకా । ఇట నన్ను పొగడగా ॥ స ॥ వారంగనలు నాడగా । మరుసతా । భేరి । వాయిద్యములు మ్రోయగా । పరిపరినెనలు బాగుగానుతించగా । సురలు సంతోషించి సురవరులు మెచ్చగా ॥ స ॥ ధరణీ నుతికెక్కినా యెర్రంబెల్లి । పురమందు నివసించినో ।

మారసుందరుడు । మరి ఉగ్ర గౌడింకా సరూగుణ కవిజేయా। సభకు సంతసించు ॥ స ॥

**– రత్న ॥ వచనం ॥ –**

ప్రాణేశ్వరా । పదివేల నమస్కారములు –

**– గంధే ॥ వచనం ॥ –**

నారీమణీ । చల్లగా వర్ధిల్లుమీ । దీర్ఘసుఖీభవా ।

**– రత్న కందం –**

కం ॥ వందనము ప్రాణేశ్వరా ।
వసుమతీశా । పన్నుగ నన్ను బిల్వనంప ।
పనియు ఏమి । తెలుపునీవింకా
నాలోని తెటపరుచు

**– గంధే ॥గీతం॥ –**

యెన్ని యాత్రలు దిరిగినా । ఏమిఫలము ఒక్క దేవుడైనా వరమునూ । ఇవ్వడాయె ఆలోసించియు నిన్నిటకు । అతివాడిదస్తి.

**– రత్న ॥ గంధే ॥ వాదం ॥ దర్వు ॥ ఆట –**

రత్న : అందుకు నీమది । సందేహపడవలదూ ॥ ప్రాణనాథా ॥
వేగ సందేహము లేక । సరూగుణ దెలిపెదా ॥ ప్రాణనాథా ॥

గంధే : అదియేమి ముచ్చట । అతివరోదెల్పవే ॥ ప్రాణనాయకి ॥
నీ పల్కులు చిత్రము పరగదోసెను నాకు ॥ ప్రాణనాయకి ॥

రత్న : కలలోనా శివుడొచ్చి । ఫలమిచ్చిపాయెను ॥ ప్రాణనాథా ॥
రెండు మాసంబులును గడిసే నీతో దెల్పగలేదు ॥ ప్రాణనాథా ॥

గంధే : యెంతో సంతోషమాయె । వెలదిరో నాకింక ॥ ప్రాణనాయకి ॥
రెండు నెలలదాక । సుందరి దెలుపోద్దా ॥ప్రాణనాయకి ॥

రత్న : పూసినా పూతలన్ని । కాతాలుగాసునా ॥ ప్రాణనాథా॥
నిజమవ్వునో । కల యవ్వునో । నేను దెల్పగలేదు ॥ ప్రాణనాథా ॥

గంధే : తరుణిరో నీవింకా । ధరణిపై నడువక ॥ ప్రాణనాయకి ॥
వొంపు మిట్టలుండు వెలదిరో భూమింక ॥ ప్రాణనాయకి ॥
రత్న : ధరణి యెర్రంబెల్లి । దాముడే బ్రోవును ప్రాణనాథా ॥
కరుణతో శ్రీ ఆంజనేయుని గొలుతాము ॥ ప్రాణనాథా ॥

**– సంధి వచనం –**

అని ఇటుల రత్నవతి । గృహంబునకు నరుదెంచి ఏమనుచున్నదనిన ॥

**– చెలికత్తె ॥ రత్నవతి ॥ వాదం ॥ దర్వు –**

రత్న : ఆకాలిగోంటినీ । అన్నంబు ఇటుదేవే । చెలియా వేగా ॥
పుల్లటి పులిగోరు । పూని ఈలుకుదేవే ॥ చెలియా వేగా॥
చెలి : ఆ రీతి మీ యాజ్ఞ । మీరక దెస్తీమి ॥ అమ్మవేగా ॥ కోరి ఈ
పులిగోరు । కొమ్మరో బోంచేయు అమ్మవేగా ॥
రత్న : కాళ్ళుచేతులు గుంజె । కండ్లు దిరగ నాయె ॥ చెలియావేగా
। నీళ్ళు ఊరుచుండే । నింతీ నా నోటిలో ॥ చెలియివేగా–
చెలి : బాదజెందబోకు । బ్రహ్మ ఓడిగట్టె ॥ అమ్మవేగా ॥ ధరణీ
యెర్రంబెల్లి । దాసుడు కవిజేయా ॥ అమ్మవేగా ॥

**– రత్న–గర్భవేదన ॥ దర్వు ॥ ఆట –**

అమ్మమ్మ మికతాళలేనే । నొప్పులధికమాయెను నోర్వలేనే । చయాన బ్రోవరే । చెలియరో వేగంబే । అమ్మమ్మ ॥ అ ॥ కనిపెంచిన తల్లులారా । నేను తల్లడిల్లగ జూసెదరా । ఒక్కరయినా రారేమే । ఓర్వజాలను నేను ॥ అమ్మమ్మ ॥ అ ॥ మంత్రసానుల బిల్వరమ్మా నాకు మంత్రిచ్చి జలమివ్వరమ్మా । కుడి నుండి పిండము । ఎడుమకు దిరిగెను ॥ అమ్మమ్మ ॥ అ ॥ ఒక్కొక్క నొప్పొచ్చెనమ్మా । నేను

ఓర్వజాలను ముద్దుగుమ్మా। చక్కని తల్లులారా। పక్కలు జల్‌జల్‌మనే ॥ అమ్మమ్మ ॥ ॥ అ ॥ బొడ్డులో సమరెయ్యరమ్మా। మీరు బిడ్డాను మనుకోనరమ్మా॥ ధరణి యెర్రంబెల్లె। దాసుడుగ్ర గౌడు మురయుచు కవిజేయా। ముదితలారా తాళా అమ్మమ్మ ॥ అ ॥

**– రత్న వచనం –**

చెలిమణి। నా కోరికే। సఫలమాయెను। నాకు మొగబిడ్డనే। జన్మించాడు। నా బాలుని పేరు రూపవంతుడని। పేరు పెట్టుకున్నాను।

**– రత్న–జోలపాట ॥ దర్వు –**

జో పార్వతిలోల। జో గుణశీలా। జో భక్త పరిపాలా। జోజో ముకుంద ॥ జోజో ॥ జో ॥ బంగారు పోలికలు। బాగు మీరగను। శృంగారముగ పాన్పు। చెలుగుచుండను ॥ జోజో ॥ జో ॥ రంగైనా బంతులు। అల్లాడుచుండ। పొంగుచు నాయినా పోడరేసితిరా ॥ జోజో ॥ జో ॥ కంటెలు కడియాలు। కలకాంతీ నగలు। నల్లపూసలు గడితి। నాచిన్ని తండ్రి జోజో ॥ జో ॥ పాలపిట్టలొచ్చి। పాలిచ్చిపొండే ఊరవిష్కలారా। ఉకూంస రారే। జోజో ॥ జో ॥

**– రూపవంతుని ॥ ప్రవేశం –**

కం॥ శ్రీ శత్రియా వంశీయుడా। జన్మించినట్టి నేను బాలుడ వినరా। రూపవంతుడందూరు ప్రముఖ నాపేరు వినరా। పదుగురు జూడగనో :

**– తెర లోపల దర్వు–ఆట –**

రాచబాలుడ నేను ॥ శత్రియా వందుడా ॥ ద్వారపాల ॥ గందేశ్వరారాజు। గనుడు నా తండ్రిరా ॥ ద్వారపాల ॥

రత్నవతి తల్లి। రమాముతో వినరోరి ॥ ద్వారపాల ॥ నా

బంగారు కిరీటంబు । బాగుగాను మెరియగ ॥ ద్వారపాలా ॥ నేను మణిహారములు చాలా । మెడనిండ దాల్చియు ॥ ద్వారపాలా ॥ దరణీ యెర్రంబెల్లి దాసుని నేలినా ॥ ద్వారపాలా ॥ చాల కరుణతో మా ఉగ్రగౌడు । కవిజేయాగ ॥ ద్వారపాలా ॥

**– తెర వెళ్ళుట–దర్వు –**

1. బాలుడను వినరా । గంధేశ్వరా మహా । రాజు పుత్రుడరా । బాలుడ నేనిక । బాలలతోడనూ ఆటపాటలతోను । అరుదెంచితి నిటు । బాలు ।

2. ధీరుడను వినరా । రణరంగ మందు । శూరుడనుగనరా । విలువిద్యలో వీరుడనేనిక । లేరురా నా సాటి । ధీరులు ఎచ్చట ॥ బాలు ॥

3. ధారుని వీడరా । యెర్రంబెల్లె । దాసుడను గనరా । మారసుందరుడు మరి ఉగ్రయ్యను సరూగుణ ఈ కవి మురుయుచు జేయగా ॥ బా ॥

**– రూపవంతుని ॥ వచనం ॥ –**

వరే సేవక । నా యొక్క నామధేయమైనా రూపవంతుడని యంటారు । నేనే గంధేశ్వర మహారాజు । కొమారుడను । నేనిపుడు మా జననీజనకుల వద్దకు పోవువాడను – జననీ జనకులారా । మీ పాదములకు । పదివేల నమస్కారములు.

**– తల్లి । తండ్రి ॥ వచనం ॥ –**

కొమారా । చల్లగ వర్ధిల్లుమీ । ధీర్ఘసుఖీభవ ।

**– రూప ॥ రత్న ॥ గందె ॥ వాదం ।–దర్వు –**

కొడు: వందనము తల్లిదండ్రులారా । వాంఛాతోను మీకికా ॥ వం ॥
నన్ను బిల్వనంపిన పనియేమొ విన్నవించుమా ॥ వం ॥

తల్లి: చల్లగ వర్ధిల్లుపుత్రా । ఎల్లకాలమునందురా ॥ చ ॥
తల్లిదండ్రుల దీవెనిగోని । చల్లగా వర్ధిల్లరా ॥ చ ॥

తండ్రి: పదహారు సంవత్సరాలు । పరగ నీకు నిండెరా ॥ ప ॥
వెంటనే నీపెండ్లి జేయగా । వేడుకనాకు గలిగెరా ॥ ప ॥

రూప: తల్లిదండ్రుల యాజ్ఞమీరుటా । తప్పుగాద జగతిలో ॥ తల్లి ॥
తల్లిరో మీగర్భమందునా బుట్టెనే కాదంటునా ॥ తల్లి ॥

రత్న: ధారుణిశ్రీ యెర్రంబెల్లి । రాముడుకవిజేయగా ॥ దా ॥
మారసుందరుడు ఉగ్రగౌడ్ మమ్ముల బ్రోవగ ॥ దా ॥

**– మహేంద్ర మహారాజు ॥ ప్రవేశం ॥ –**

కం॥ శ్రీనివాసాదేవా । గోవింద అచ్చుత–
మురహరి కుంజర వరదదేవా । దేవా
సన్నుత సేవింతుము మమ్ముబ్రోవు
మురహరి కృష్ణ । శ్రీ రుక్మిణీ దేవాదేవా

**– తెరలోపల ॥ దర్వు ॥ ఆట –**

రాజేంద్రుడేతెంచెను । మహేంద్ర మహారాజు సభకు వచ్చెనూ। రాజా రాజా మహారాజులు బొగడగ । ఈ సమయంబున యిట కరుదెంచితి ॥ రా ॥ మణికీరిటము దాల్చియు మేనెల్లనూ । మంచి భూషణము లేసియు । పరివరసేనలు । బాగుగా నుతింప । సరూగుణ సేవించి । సభ కరుదెంచితీ ॥ రా ॥ ధరణిలోనే వినరా । యెర్రంబెల్లి । పురంలో గనరా । మారసుందరుడు । మరియు ఉగ్రగౌడు కరుణతో కవిజేయ। సరూగుణ వచ్చితి ॥ రా ॥

– తెర వెళ్ళుట–దర్వు–జంపె –

రాజా । మహేంద్రమహా । రాజా । రాజా । రాజామహా । రాజులు బొగడగ । ఈ సమయంబునా । ఈట కరుదెంచితీ ॥ రాజా ॥ శూరా । శత్రుల జనసంహారా । ధీరాధీరుడను । దివ్యచరిత్రుడా । లేరురా నాసరి వీరులు । పృథివిలో ॥ రా ॥ దారా । యెర్రెంబెల్లిపురా । ధరణి నెర్రంబెల్లి । దాసుడుగ్ర గౌడ్ । కోరి కవిజేయగ జేరితి సభకిల ॥

– ద్విపద –

వినరోరి ద్వారక । విన్నవించెద నీకు కణరోరి నా పూర్వ । కథను వేగా । మహేంద్రగిరి యనె । మరి పట్నము నాది । నా పేరు మహేంద్ర మహారాజునురా । హంసవతి, నా భార్య । అతిప్రేమ తోడుత । అతిరూపవతి యనే । పుత్రి వినరా । సభను జేరగ వచ్చితి । సచివారేణ్య –

– అతిరూపవతి । ప్రవేశం –

కం ॥ శ్రీ కైలాస నివాసా । పాకారి వైరయిగా ।
పన్నగశయనా । లోకాదీశ్వరా । యీశ్వరా
నీకు మ్రొక్కెద బ్రోవు । నిర్మల చెరితా ।

– తెరలోపల–దర్వు–ఆట –

1. బాల వచ్చెను చూడరే । రూపవతి । బాల వచ్చెను చూడరే । చెలియారో పనిబూని । పనతులు బిలువగా । బలి బలి యనగాను । నరుదెంచితినీ ఈటకు ।

2. కురులు నున్నగదువ్వియు । కొప్పున విరజాజిమల్లెలు దాల్చియు । కొమ్మరో దేహమున । ఆభరణములల్లాడు । సరూగుణ చెలులంత । సరసజాక్షిని జూడ । ॥ బాల ॥

3. కొనగోట్ల తిలకంబును । మొఖమునందు కొమరొప్పగాను దాల్చియు । ఘల్లుఘల్లు నా పాదగజ్జెలు మ్రోయగ । పుడమిలో జనులంతా । పూబోణిని జూడగా ॥ బా ॥

4. అలివేణిని వినువోయమ్మా । కోరిక తోడ । నరుదెంచితి నిటకో నోయమ్మా ధరణీ యెర్రంబెల్లె । దాసుడుగ్ర గౌడీ । కోరి కవిజేయగ । జేరవచ్చితి నిటకు ॥ బాల ॥

**– తెర వెళ్ళుట–దర్వు–ఆది –**

1. బాలతెరవెడలెదానోయమ్మా । నా వార్త నీకు । మేలుగా విన్న వింతునమ్మా । ఆటపాటలలో ఆరితేరినదాన్ని । ఈ సమయంబున । ఈటకరుదెంచితీ ॥ బాల ॥

2. పాటాలగాందీ వినవే నేను । ఈ వనము నందూ । ఆటలాడగ వస్తినమ్మా । ధరణీ యెర్రంబెల్లి । దాసుడు ఉగ్రయ్యా మురయుచు కవిజేయా । ముదముతో వచ్చితి ॥ బాల ॥

**– ద్విపద –**

వినవమ్మా ఓ కొమ్మ । వినుముద్దులగుమ్మా । కనవమ్మ నాయొక్క । కథను వేగా । తండ్రి మహేంద్రరాజు । తల్లిహంసవతి । నాపేరు రూపవతి । నియముగాను । జనకుండు బిల్వనంపె । జయముతో నన్నింక । పోవుదానను నేను । పొందుగాను.

**– రూపవతి మహే ॥ వాదం ॥ దర్వు–ఆది –**

రూప : వందనములు జనక నీదు । అండ జేరితినీ ॥ వం ॥ దండిగా దీవించునన్ను । బిల్వ నంపిన పనియు ఏమి ॥ వం ॥

మహే : చిన్నీముద్దుల పుత్రికన్న । తల్లిరో సంతోషమాయె ॥ చి ॥ నీదు పలుకులు వినగ మదికి । నిండూగ సంబూరమాయె ॥ చి ॥

రూప : యేమి కారణంబు కొరకు । యెందుకు ఇటుబిలిసినారు ॥ యె ॥ నాయన నాతో విన్నవించు । నట్టి సంగతి వినియేదాను ॥ యె ॥

మహే : నీదు పెండ్లి జేయగ నేను । నిశ్చయించుకుంటినమ్మా ॥ నీ ॥ ఏమనందువో యేమని వేగమె బిల్వనంపితి ॥ నీ ॥

రూప : అందుకు నీమాట నేను । కాదనేదాననా తండ్రి ॥ అం ॥ సందేహమేమిలేక । సరూగుణజేయు । నిశ్చయముగా॥ అం ॥

మహే : ధారుణీశ్రీ యెర్రంబెల్లి । పురమందూ వెలసినానూ । కరుణతో యా ఉగ్రగౌడ్ కవిజేయగ జేసెదానూ ॥ దా ॥

**– మహేంద్ర ॥ వచనం ॥ –**

వరే సేవకా । నా పుత్రిక । నేను జెప్పిన మాట । జవదాటకుండ పలికి నాది । వెంటనే బ్రాహ్మణోత్తముల పిల్వుము పిల్లవాణి జాడ తెచ్చెటందులకు ॥

**– మంత్రి ॥ వచనం ॥ –**

సరే । అలాగే రాజా ॥

**– బ్రాహ్మణుడు । రాకడ । దర్వు – ఆట –**

1. బ్రహ్మత్పరాపరాబ్రహ్మన్నిరా । నే బ్రహ్మ మెరిగిన యెంకా ముబోట్లన్నిరా । సమ్మతితో మంచి నిమ్మకాయలతొక్కు । కమ్మని నెయ్యితో కలియా భోంచేసేటి ॥ బ్ర ॥

2. మోదంబుతో నాల్గు వేదంబులున్ । నే శోధించితినీ బ్రహ్మ । కెదంబున్ । మేదినీ విప్రులు పాదుగా । నాదగు । వాదుజేసిన వార్ని । కాదనిపించెదా ॥ బ్ర ॥

3. ధరణీ యెర్రంబెల్లి । దాసుదుగ్రాగౌడ్ కరుణతో కవిజేయా ।
కదిలి వచ్చితి నిటకు ॥ బ్ర ॥

**- మంత్రి । వచనం । -**

ఓ బ్రాహ్మణా । నిన్ను మా మహేంద్ర మహారాజు రమ్మన్నాడు । రండి పోదాము -

**- బ్రాహ్మణుడు । వచనం । -**

సరే పద పోదాము -

**- బ్రాహ్మణుడు । వచనం । -**

రాజేంద్రా । మమ్ము బిలిపించిన పని యేమి ॥

**- మహేంద్ర । వచనం । -**

బ్రాహ్మణ । నమస్కారములు । నాయొక్క కోమర్తైనా । రూపవతికి । తగిన వరుని జూచి రమ్మనుటకును స్వామి ।

**- మహే ॥ బ్రహ్మ ॥ వాదం ॥ దర్వు -**

మహే : రూపవతికి తగిన । వరుణి జూచుకరమ్మి
నీవు సందేహము లేక । సరూగుణబోవయ్యా ॥ విప్రవర్యా ॥
బ్రాహ్మ : ఆ రీతి మీయాజ్ఞ । మీరకబోయెదా ॥ రాజవర్యా ॥
నా వెంట సైన్యంబు । నయముగ దోలించు ॥ రాజవర్యా ॥
మహే : సైన్యాధిపతి తోటి । చెప్పి తీసుకపోండి ॥ విప్రవర్యా ॥
సంతోషముగ మీరు । సరూగుణ పోయిరండీ ॥ విప్రవర్యా ॥
బ్రాహ్మ :చిన్నదాన్ని పోటో । సింగ్రా మేమివ్వండి ॥ రాజవర్యా ॥
రాణీ పేరేరు వయస్సు । నయాముగ దెలపండి ॥ రాజవర్యా ॥
మహే : అతిరూపవతి పేరు । పదహారెండ్ల వయస్సు ॥ విప్రవర్యా ॥
రూపవతికి తగిన । వరుణి జూచుకరమ్మి ॥ విప్రనాథా ॥

బ్రాహ్మ: ధరణీ యెర్రంబెల్లె । దాసుడు కవిజేయా ॥ రాజావర్యా ॥
మారసుందరుడు । మరిఉగ్రగౌడింకా ॥ రాజావర్యా ॥

**– మహేంద్ర ॥వచనం॥ –**

బ్రహ్మణ ఇదిగో ఈ ఫోట్వోను గైకొనుము । నా పుత్రికకు । తగిన జోడు కాని వేదికి దేవులాడుకరమ్మి ।

**– బ్రహ్మ ॥ మంత్రి ॥ వాదం ॥ దర్వు –**

బ్రాహ్మ : పోదాము పదవయ్యా మంత్రి । పొద్దుబాయె మనకు ।
సందేహము లేక । సైన్యంబును వెంట దీసుకొని ॥ పో ॥
మంత్రి :సైన్యం దీసుకొని పంతులు । సరూగుణ వచ్చితిని । దాన
దానంబులు గజముల పైనా । బెట్టుకొని త్వరగా ॥ సై ॥
బ్రాహ్మ : వంట పాత్రలాను ఓండె । పైనగట్టు కోని । అడవిలోదప్పి ।
అకలి గోంటిమి ఏమి తినేదమయ్యా ॥ వం ॥
మంత్రి :పంతులయ్యా వినమా । పన్నెండు । ఆమెడాలు వచ్చితిమి ॥
నట్టడివిలో చీకాటాయెను । ఏమిసేతమయ్యా ॥ పం ॥
బ్రాహ్మ : గజముల నీవింక చెట్లకు । గట్టు వేగమునా సైన్యం మనము
అందరమొకచోట । పండుకుందమయ్యా ॥ గ ॥
మంత్రి: తూర్పుపడమటను జూచి । ఉత్తరమొచ్చినాము । కన్యకు
తగిన వరుడు మనకు కనిపించడాయె ॥ తూ ॥
బ్రాహ్మ: రాజా భూవరుండు మనల । నమ్మితోలినాడు । ధరణీ
యెర్రంబెల్లి దాసుడు ఉగ్రయ్య గౌడ్ । కవిరాయెగాదు ॥ రా ॥

**– బ్రాహ్మ ॥ వచనం ॥ –**

మంత్రివర్యా ఇకపోద్దుగూకినాడి ఇచ్చట పండుకుందాము । తెల్లవారితే తర్వాత ఆలోచన –

**– సంధి వచనం –**

ఈ కథ ఇక్కడుండగా । చెంద్రగిరి పట్నంలో । గంధేశ్వర మహారాజు ఏమనుచున్నడనగా –

**– గంధేశు ॥ వచనం ॥ –**

ఓ మంత్రివర్యా । మన రూపవంతుడికి తగిన కాంతను జూచుకరమ్ము । ఇదిగో ఈ పోట్వని । తీసుకొని –

**– సంధి వచనం –**

ఇట్లు మంత్రి పోట్వను తీసుకొనిపోగా । బ్రాహ్మణుని గాంచీ । ఏమనుచున్నాడు

**– మంత్రి ॥ వచనం ॥ –**

బ్రాహ్మణ । తమ గ్రామ మెక్కడా యెందు కెల్లుచున్నరయ్యా ॥

**– బ్రాహ్మ ॥ మాటలు –**

మంత్రివర్యా । మా పట్టణం । మహేంద్రగిరి పట్టణం । ఆ పట్టణం పరిపాలించె । మహేంద్ర రాజు । కొమార్తైన । రూపవతికి । తగిన వరుణి జూచి రమ్మనగ । బయలుదేరినాము

**– మంత్రి మాటలు –**

ఓహెూ । బ్రాహ్మణ । మా రాజు గంధేశ్వర మహారాజు । కుమారుడైనా। రూపవంతుడు । అతిని పోట్వో ఇదిగో చూడుము । ఏది మీ రాజు। కుమార్తై పోట్వో ఇటుదెమ్ము । చూచెద ।

**– మంత్రి వచనం –**

ఓహెూ । సరే బాగుగానేయున్నది । నా పోటో నీవు దీసుకపొమ్ము । నీ పోటో నేను తీసుకపోతాను –

**- బ్రాహ్మ ॥ వచనం ॥ -**

సరే । అలాగే పోదాము -

**- గంధే ॥ మంత్రి ॥ వాదం ॥ దర్వు -**

గంధే : పోయిన కార్యంబు । శుభ మాయెనా లేదా మంత్రివర్యా ।
నీవు సందేహము లేక । సరూగుణదెల్పుము ॥ మంత్రివర్యా ॥

మంత్రి :దేశదేశంబులు, వేగ దిరిగితిమయ్యా ॥ రాజవర్యా ॥ తూర్పు
పడమట ఉత్త । రండిదు జూస్తిమి ॥ రాజవర్యా ॥

గంధే : ఏ పట్టణంబుకు । ఏగు దెంచితిదయ్యా ॥ మంత్రివర్యా ॥ ఏ
రాజు బిడ్డనూ । ఏచట జూచితిరయ్యా ॥ మంత్రివర్యా ॥

మంత్రి :మహేంద్ర గిరి పట్నం । మరి ఏగితినయ్యా ॥ రాజవర్యా ॥
మహేంద్రుని బిడ్డ । మరి చిన్నబాలను ॥ రాజవర్యా ॥

గంధే : కణ్యానామం యేమి । పోటో జూపించుము ॥ మంత్రివర్యా ॥
మన బాలునుకి తగిన । రూపమున్నదా లేదా ॥ మంత్రివర్యా ॥

మంత్రి :అతిరూపవతి పేరు । అతి సౌందర్యవతి ॥ రాజవర్యా ॥
సూర్య చంద్రులకన్న ।మించినా కాంతియు ॥ రాజవర్యా ॥

గంధే : మనసుకు ఆనంద ।మాయెను భువిలోనా ॥మంత్రివర్యా॥
యాధరణీ యెర్రంబెల్లె దాసుడు కవి జేయా ॥మంత్రివర్యా॥

**- గంధే ॥ వచనం ॥ -**

మంత్రి రేపే మహేంద్ర గిరి పట్నం బోయి । లగ్నమునకు రమ్మని చెప్పుడు ముందు మన పట్టణంబు శృంగారింపు-

**- మంత్రి ॥ వచనం ॥ -**

సరే । అదు విధమే । చేయగలనూ -

**- మంత్రి ॥ వచనం ॥ -**

ఓ మహేంద్ర రాజా । నీ యొక్క కొమార్తెను తీసుకోని । మా గంధేశ్వర మహారాజు లగ్నం పందిట్లకు రమ్మన్నాడయ్యా ।

**- మహే ॥ వచనం -**

సరే అలాగనే । పోవుదాము పదా -

**- గంధే ॥ వచనం । -**

ఓ బ్రాహ్మణ । ముహూర్తం వెళ్ళిపోతాది లగ్నము । ముందు కానివ్వండి-

**- బ్రాహ్మణ శ్లోకం ॥ లగ్నం జేయుట -**

తదేవ లగ్నం । సుదినం । తారాబలం । చంద్రబలం । విద్యా బలం।
తదేవ లక్ష్మీపతేః తుగ్రిర । యుగస్మరామి - సావదానం । దైహదానం।
శ్రీలక్ష్మి పతేః । తదేవ । తారాబలం । చంద్రబలం ।

**- రూపవంతుడు । రూపవతి ॥ మహే-వాదం-దర్వు-ఆది -**

రూపవతి : వందనములు జననీజనక । పోయివచ్చెదమొ ॥ వం ॥
మిమ్ము విడిచి నేను ఇపుడు ఎట్లు బోవుదునూ ॥ వం ॥

మహే : కన్న తల్లి మమ్ము విడిచి । పోయివచ్చెదవా ॥ క ॥ చిన్న
నాటియు నుండి నీలోని । పొద్దుబాయెనమ్మా । ॥ కన్న ॥

రూపవంతు : మామ మేము పోయివత్తుము । మన్నించియు బంపు
॥ మా ॥ వెరుపు జెందకు కూతురుపైనా । వెడ్కితోను యుండూ
॥ మా ॥

రూపవతి : పతిలేని సతియు ఉన్నా । ప్రజలు మెచ్చెదరా ॥ ప ॥
యుల్లం లోపల తల్లిదండ్రుల । కీర్తినిల్పుకుండు ॥ ప ॥

మహే : ఎంత ధన్యురాలవు బుద్ధులు । యెవ్వరు జెప్పిరమ్మా ॥ ఏం ॥
పేరుకు తగిన నిండు గుణంబును । నీకు గలిగే తల్లి ॥ ఏం॥

రూపవంతు : పోయిరమ్మని యనియు మామ । దీవించియు బంపు
॥ పో ॥ ధరణీ యెర్రంబెల్లి దాసుడు ఉగ్ర గౌవుడు కవిజేయా
॥ పో ॥

## – సంధి వచనం –

అని మహేంద్ర । మహారాజు । అల్లుని బిడ్డనీ సాగనంపగా । రూపవతి । రూపవంతుడు

## – వాదం–దర్వు –

రూపవంతు : పొద్దుబాయె పోవుదాము । చెలి యందోవేగా । ॥ పో ॥
ఆలస్యంబు జేయవలదూ । అతివతో వేగా ।

రూపవతి : సేనలంత గూడి రథము । ఎక్కి పోవుదాము ॥ సే ॥ ఈ
వనము యంతను శృంగారము జూడగ వేడుక గలిగెనాథా
॥ సే ॥

రూపవంతు : వనములో నిద్రించిన నాకు । వేడుక గలిగే భామా
॥ వ ॥ ఏమినందువు పుప్వడి లేదో ॥ వేగ గుకు దెల్పా
॥ వ ॥

రూపవతి : పట్టపగలు నిద్రజెందుట । పాటిగాదు నాథా ॥ పట్ట ॥
గట్టిగాను మన పట్నము బోయ్యి గాడ నిద్రజెందుదాము
॥ ప ॥

రూపవంతు : ధరణీలోన వలయు ఏర్రంబెల్లి పురమునను ॥ ద॥
కరుణతో దాసుడు కవ్వియు జేయగా కదిలి వచ్చినము ॥ ద ॥

## – రూపవంతు ॥ వచనం ॥ –

చెలిమణి । ఇదియె మనపట్నం । నాయొక్క తల్లిదండ్రులు ముందు
వారి పాదసేవ జేయుదాము పదా –

**– నలుగురికి వాదం–దర్వు– ఆది –**

రూపవతి : వందనములు అత్తమామ । నిండు మోదమునా ॥ వం ॥

కరుణతో దీవించవమ్మా । కలజాడ శుక్ష ॥ వం ॥

రత్నవతీ : చల్లగ వర్థిల్లవమ్మా । అతిరూపవతిలో ॥చ॥ యుల్లమున

రంజిల్లి అత్త మామ కీర్తి నిలుపు ॥ చల్ల ॥

గంధే : సంతోషమాయె మాకు । అతిరూపవతితో ॥ సం ॥ బాలరో

నీ పలుకులు విన్న । సంతోషమాయెగా ॥ సం ॥

రూపవంతు :తల్లిదండ్రుల మాటమేము । కాదానీయందుమా ॥ త ॥

మీరు జెప్పిన విధముగాను మేధినిలో దిరిగిదాము ॥ త ॥

రత్నవతీ : ధరజనులు జూసిన మీకు । నరదృష్టి దగులునూ ॥ ద ॥

తల్లి మేడస్త్రీలా మేడ । పైన మీరు ఉండుడి ॥ ద ॥

రూపవతీ :అదు విధమే అత్తరో మేము । ఆనందముగుందుము

॥ అ ॥ ధరణీశ్రీ యెర్రంబెల్లి । దాసుడు కవిజేయగా ।

**– రూపవతి ॥ వచనం ॥ –**

అత్తయ్యా । సరే నీవు జెప్పిన ప్రకారంగానే పిడాస్త్రీల మేడ పైన యుంటాము.

**– రత్నవతి–గంధే ॥ వచనం ॥ –**

సరే వెళ్ళుండి మేడ పైకా –

**– దేవకన్యలు ప్రవేశం –**

పద్మావతి–రంభ–ఊర్వశి

కం ॥ ఇందులోకమున నెండేటి । దేవేంద్రుని

సభలో మేమున్ । స్త్రీలము మేమున్

పద్మావతి యందురు నన్నిక । పేరుకు

తగినట్టి దానిని । ప్రియాగ వినదే

**– తెరలోపల–దర్వు–ఆట –**

1. దేవాలోకం నుండే । దేవాకన్యలమమ్మ చెలియాలారా ॥ నేను దేవేంద్రుని సభలోన నాట్యంబు సలిపెదా ॥ చెలియాలారా ॥

2. నన్ను ఇంద్రుడు మెచ్చినా । దేవకన్యలమేము ॥ చెలియలారా ॥ నేదుని బూని నరలోకము ప్రతి వచ్చితిమమ్మా ॥ చెలియలారా ॥

3. నేను ధరణీ యెర్రంబెల్లి । దాసుని రంసీతి ॥ చెలియలారా ॥ కడవాతోయో ఉగ్ర । గౌడు కవిజేయగా ॥ చెలియలారా ॥

**– తెర వెళ్ళుట–దర్వు–ఆది –**

వనితా తెర వేరే లేదానోయమ్మా । నా వార్త నీకు । వడిగ విన్నవింతు ముద్దులగుమ్మా మల్లెలు మొల్లలు । మంచి చామంతులు మెమమీరగను। కొప్పుని బెట్టియు ॥ వ ॥ కలికి బంగారు చీరె గట్టి । కంచుకదా పినా పంచెవన్నెల రవికె దొడిగి । నల్లని కురులనున్నగా దువ్వియు । పాపెడినడుమను । బొట్టు మెరుపు వెసము ॥ వ ॥ ధరణీలో పేరుగాంచితినమ్మా । యెర్రంబెల్లి । ఉగ్ర గౌవుడు కవిజేయాగా వచ్చితినమ్మా । మారసుందరుడు । మరి ఉగ్రయ్యను । కోర్కెలారా । కవి । కోమలి వ్రాయగా ॥ వ ॥

**– పద్మ ॥ వచనం ॥ –**

చెలిమణి విన్నావు గదా । నేను పద్మావతిని ఆ దేవలోకములో దేవేంద్రుని పట్టముండే రంభను । ఈ ధరలోకం జూడవచ్చినాను । గంధేశ్వరా మహారాజు పట్నంలో యేడుకోలలు గలవట । ఆకోలల మధ్యన పాలగుండము గలదట । అందులో స్నానమాడి పోవలెనని । కోర్కె గలిగినది । పోవుదానను ।

– సంధి వచనం –

ఇటుల పద్మావతి స్నానమాడి । పోవుచుండగా । పిడాస్త్రీల మేడమీద । పవలించియున్న। రూపవంతుని సౌందర్యంగాంచి విరహబాధ జెంది–

– పద్మ ॥ వచనం ॥ –

అబ్బ యెంతి సుందరాకారుడు । ఈ మేడ మీద । దంపతులు । పవలించియున్నారు. ఈ స్త్రీకి దెలియకుండ । మత్తు జల్లి ఇతనిని తీసుకపోయ్యి । దేవలోకములో । నా కోర్కె దీర్చుకుంటాను । అబ్బా యెంత । శోభ యెంత శోభ ।

– సంధి ॥ వచనం ॥ –

రూపవంతుడు । నిద్రనుండి మేలుకగాంచి ఏమనుచున్నదనగా–

– రూపంవంతుని ॥ కందము ॥ –

హరి హరి ఇదియేమి । అన్యాయ మాయ యెందు నుండి నేను । ఇందు వస్తిన్ । యిది యేమిలోకం । యెవ్వరి పట్టణంబు । ఎటు వచ్చితినో నాకేమి । తోసదాయె ॥

– రూపవంతుని । శోకవళి–దర్వు –

దైవమా ఇది యేమిమాయా । దేవలోకము జేరుట ॥ దై ॥ యెవ్వరు దెచ్చిరి నన్ను ఈటకు । యేమి సేయుదు దైవమా ॥ యె ॥ పగను బూని దెచ్చినట్టె । పాపాత్ములెవ్వరో ॥ ప ॥ యెవ్వరికి నేరము నేను యేమిజేసితి దైవమా ॥ యె ॥ హంసతూలికపాన్పు పైనా । పవ్వలించి యుంటిమి ॥ హం ॥ నాదు జననీ జనకులెంత । శోకించుచుండిరో ॥ నా ॥ నాదు సతియు రూపవతియు । యెంత శోకించుచున్నదో ॥ నా ॥ యేమి సేయుదు రూపవతినీ । యాడజూతును నేనికా ॥ యె ॥ భూమిలో యెడబాటు మనకు । గలిగెను ఈవేళనూ ॥ భూ ॥

దేవకన్యలు  యెవ్వరో నన్ను ధీరా తోడ దెచ్చిరి ॥ దే ॥ దేవమానవు- లెవ్వరైనా । కానవస్తలేరుగా ॥ దే ॥ ఏమి కారణములకై । యెవ్వరు దెచ్చిరి నన్నికా ॥ ఏమి ॥ వెదికి జూసిన ఒక్క । రైనా లేరు ఇక్కడ ॥ వ ॥ ధరణీ యెఱ్రంబెల్లిలోనా । దాసుడు కవిజేయగా ॥ ద ॥ మారసుందరుడు ఉగ్ర గౌవుడు కవిజేసెగా ॥

**- రూపవంతు ॥ మాటలు -**

ఆహా ॥ దైవమా । ఇది యేమి మాయెనో గదా ।

**- పద్మావతి గీతం -**

రాకుమారా నీవు । రంజిల్ల నేటికి । ధీరతో నుండుమా । దీగుబయాల । నీద సుందరమును । నేజూసి ఓర్వక । కోరి తెచ్చితినయ్యా । కోమలాంగి ।

**- వాదం-దర్వు -**

రూపవంతుడు - పద్మావతి

రూపవంతు : యెందుకొరకు నన్ను । యిందు దెచ్చినావే ॥

॥ మోహనాంగి ॥ నీవు నన్ను జూసియు । చాలా । నవ్వుచునుంటివే ॥ మోహనాంగి ॥

పద్మ : అటుగాదు వినవయ్యా । ఆ మాటలనవలదూ ॥ సుందరాంగ ॥

నీదు సౌందర్యము జూసీ । సరూగుణదెచ్చితి ॥ సుందరాంగ ॥

రూపవంతు : దేవలోకము నుండీ । దేవకన్యవు నీవు ॥ మోహనాంగి ॥

నేను మానవుండను । నీవు । ఘోర తప్పింకా ॥ మోహనాంగి ॥

పద్మ : అటులనదగదయ్యా । అతివేగము నన్ను గూడు ॥ సుందరాంగ ॥

నాకు మదనతాపంబును । మరిహెచ్చుయ్యెనయ్యా ॥ సుందరాంగ ॥

రూపవంతు : నరుడానునేనింక । నాతో పొందుయెట ॥ మోహనాంగి ॥
నీకు శరణు జేసెదగాని । ఆ మాటవలదమ్మ ॥ మోహనాంగి ॥
పద్మ : దండమునకు వేయ్యి । దండాలు జేసెదా ॥ సుందరాంగ ॥
చెంగునా చెక్కిల్లు । అందుకో మ్రొక్కెదా ॥ సుందరాంగ ॥
రూపవంతు : అనరాని మాటలు । అనుట ధర్మము గాదు ॥ మోహనాంగి ॥
నీవు యెన్ని జెప్పినగాని । ఒప్పదు నామనస్సు॥ మోహనాంగి ॥
పద్మ : అంగాన కుచములు । అందుకో మొక్కెదా ॥ సుందరాంగ ॥
నేను మరునిబారికితాళా । మరికేళి గూడుమీ ॥ సుందరాంగ ॥
రూపవంతు : నా సతి రూపవతి । ఎంత శోకించునో ॥ మోహనాంగి ॥
నా సతినీగాదనీ వేరే । సతినీ ముట్టబోను ॥ మోహనాంగి ॥
పద్మ : నీ రూపవతినీంక । నీవు జూడగలేవు ॥ సుందరాంగ ॥
నన్నుమించిన దేముంది । నీ రూపవతిమింక ॥ సుందరాంగ ॥
రూపవంతు : సతిపతుల మిట్ల । యెడబాప ధర్మంబా ॥ మోహనాంగి ॥
ఈ సభలోన జనులంతా । చాలా నిన్ను దిట్టెరు ॥ మోహనాంగి ॥
పద్మ : మనస్సు తల్లడిల్లె । మరిబారికితాళ ॥ సుందరాంగ ॥ నన్ను
అదుముకోబిదేరా । ఆగకున్నది మనస్సు ॥ సుందరాంగ ॥
రూపవంతు : దేవకన్యవు నీవు । దరిజేరా రాకుమీ ॥ మోహనాంగి ॥
మానవుండను నేను । మరి నాకు దోషంబు ॥ మోహనాంగి ॥
పద్మ : ధరణీ యెర్రంబెల్లి । దాసుడుగ్రా గౌడు ॥ సుందరాంగ ॥
కరుణతో మనపైనా । కవిరాసే దాసుడు ॥ సుందరాంగ ॥

**– రూపవంతుని ॥ గీతం –**

నా జననీ జనకులకు । నన్నేడాబాపిదెను । న్యాయంబుయగునా । భూమిలో జనులంతాజూసీ ।బావంబును నవ్వెదరు. బల్కుమాటలున్ ॥

## – పద్మ–రూపవంతుడు–దర్వు–వాదం –

పద్మ : రమ్ము రమ్ము రాజా । మదనతాపామెచ్చాయె తేజా ॥ ర ॥

తడువు సేయకు ఓర్వజాలా । తల్లడిల్లె రాజా ॥ ర ॥

రూపవంతు : ఏమనందునమ్మా । నాపైనా ప్రేమేమమ్మా ॥ ఏ ॥

మానభంగము నేను జేయా । మగువరో వినవమ్మా ॥ ఏ ॥

పద్మ : పురుషోత్తము లేదా । నీకు పూని పలికెదావా ॥ పు ॥

ఆడదాని వలె చీరే । రవికే దొడిగేదవా ॥ పు ॥

రూపవంతు : ఉరుకన్నకోలది । మాటలులావు బలికే ఉశారుది ॥ ఉ ॥

రాజులకు మెప్పైమింది । నాతోటిగూడ సిగ్గులేనిది ॥ ఉ ॥

పద్మ : రాజులైనాను । సురులకైనా వెరువబోను ॥ రా ॥

రాజాకుమారుడవు । కన్నుల గానకబలికేదావా ॥ రా ॥

రూపవంతు : పాపిదానవమ్మా । ఓర్వక దెచ్చితివమ్మా ॥ పా ॥

నోటికొచ్చిన రీతి బలికేవు । నోరుమూయవమ్మా ॥ పా ॥

పద్మ : నోరు మూసుకోని । గోడకు బల్లివై ఉండువారి ॥ నో ॥

దేవకన్యలతోటీ । నీ పంతము సాగదోరి ॥ నో ॥

రూపవంతు : యెమిసేతునేను । నా కెవ్వరు దిక్కు నాకు ॥ యె ॥

భూమిలో శ్రీ యెర్రంబెల్లి । బాదజెందుటాకు ॥ యె ॥

## – పద్మ మాటలు –

వరే రూపవంతుడా । బంగారు బల్లివై గోడకు ఉండుము । ఇదే నా శాపం ।

## – సంధి వచనం –

చెంద్రగిరి పట్నంనా । రూపవతి నిద్ర నుండి మేలుకొని ఏమనుచున్నది ।

**- రూపవతి ॥ మాటలు -**

ఓ చెలు మణులారా । నా ప్రాణేశ్వరుడూ నాతో పవ్వలించి యుండెను । యిప్పుడు లేడు । యెచ్చటికి పోవొచ్చు । నాకు చాల ఆశ్చర్య మనిపించెను-

**- రూపవతి ॥ శోకావళి - ఆట -**

యేమిసేయుదు ప్రాణనాథా । నిన్ను యెడబాసి ప్రేమతోడ । పవ్వళించి యుంటిమి । ఇరువురము యొకచోట యెడబాటు గలిగెను । ఏమి సేయుదు దేవా ॥ యేమి ॥ నా యత్తమామలిది విన్నా । యెంత శోకించెదరో కోపమునా । రూపవంతు ఏడియని నన్ను అడిగితె । యేమానిదెలుపుదు। యెటుల సేయుదు దేవా ॥ యేమి ॥ బందిఖానలో వేతురేమో నన్ను బాధలు మిక బెట్టెరేమో । చెయ్యని నేరంబు చేకూర్చె దేవుడు । కంపలో బడ్డట్టె । కాకినైయితి నేను ॥యేమి॥ సతి పురుషుల చక్కదనము । జూసి ఓర్వలేకను బాపిరేమో । అపకీర్తి పేరును । అవనిలో నాకొచ్చె । మాయత్త మామలకు । మరి యేమి దెల్పుదూ ॥ యేమి ॥ యేమిజేతురో నేను దెలియా । ఈ అవనిలో నన్నింక మగువా । ధరణీ యెర్రంబెల్లి । దాసుదుగ్ర గౌడు । కరుణతో కవిజేయా కష్టము నాకొచ్చె ॥ యేమి ॥

**- సంధి వచనం -**

ఆ సమయంబునా । చెలికత్తెలు రాజు సన్నిధానమునకు ఏగి ఏమనుచున్నారు.

**- చెలికత్తె గీతం -**

వందనములు రాజేంద్రా । వసుమతీశా । వచ్చి నా కార్యంబు నీతో । విన్నవింతుము మధ్య రాత్రివేళ । మరి మీదు సుతుండు మాయమై పోయెను । మరి వినుమా ।

**– గంధేశ్వర ॥ గీతం –**

యేమి సేయుదు పరమేశ్వరా । యెటుల సేయుదూ సుతుని అపహరించు కెళ్ళిరా చోరు లెవ్వరున్ । వెళ్ళి మడుగుదును కోడలివి। వేగిరమునా । బ్రతికి యున్న ఫలమేమి । బాగుగనేనున్ ।

**– గంధే ॥ రూపవతి –**

వాదం – దర్వు

గంధే : చిన్ని బాలరో సుతుడు ఏడి । విన్నవించవే బాలికా ॥ చిన్ని ॥
యేడాంతస్తుల మేడపైనా । వెగమె మీరు ఉంటిరి ॥ చిన్ని ॥

రూపవతి : మేడపై నులక పాన్పుపైనా । పవ్వలించి యుంటిమి ॥ మే ॥ నిద్రబోయి నేను ఉంటినీ । నన్ను విడసీ పోయెను ॥ మే ॥

గంధే : ఎక్కరాని దిగరాని । ఏడంతస్తుల మేడ మీదికి ॥ ఏ ॥ నీతోను జెప్పక సుతుడు । యెచ్చోట కేగెనే దెల్పవే ॥ ఏ ॥

రూపవతి: నాతో జెప్పలేదు మామ । ఏమి సేయుదునేనిక ॥ నా ॥
నాతో జెప్పిపోతెను నేను పోనిచ్చెదాననా ॥ నా ॥

గంధే : నమ్మరాదు స్త్రీల మాట । నయముగ నిటు బల్కుట ॥ న ॥
రూపవతి నీవునాదు । సుతుని జూపవే పాపీ ॥ న ॥

రూపవతి : ఇంత కక్ష మాటలేలా । కరుణజూడుమా మామా ॥ ఇం ॥
నీకన్న నాకు యెవ్వరు దిక్కు యున్నారా మామా ॥ ఇం ॥

గంధే : దిక్కు సక్కి లేక నేను । దీనుండా నైతినీ ॥ ది ॥ తనయుండు లేని యెడలా । కరుణ యెటుల జూతును ॥ ది ॥

రూపవతి : నేనేమిసేయలేదు । కరుణ జూడు మావయ్యా ॥ నే ॥
కన్న తండ్రి వలెను నన్ను। కరుణ జూడుమి మ్రొక్కెదా ॥ నే ॥

గంధే : మాయంబు జేసి సుతుని । మారు బల్కుచుంటివే ॥ మా ॥
మంచిగా నిన్ను అడిగితె । నాదు సుతుని జూపవే ॥ మా ॥
రూపవతి: నమ్మరు నామాట మీరు। యెన్ని విధముల దెలిపినా ॥ న ॥
నీపాదముల సాక్షి । నాకేమి దెలియదూ ॥ న ॥
గంధే : చేతి ఖడ్గంబున నిన్ను । చెండించి వేసెదా ॥ చేతి ॥ నాదు
సుతుని జూపకున్న । నళినయదక్షిరో ॥ చె ॥
రూపవతి : కఠినంబు యేల నాపై । కరుణజూడు మామయ్యా ॥ క ॥
ధరణీ యెర్రంబెల్లిలోనా । దాసుడు కవిజేయగా ॥ క ॥

**– రూపవతి ॥ గీతం –**

వందనములు మామయ్యా । వసుమతీశా । నిద్రలో మాయమైపాయె నమ్మవేమి । నన్ను కొట్టిన తిట్టిన । చంపిన మీరే దిక్కు ।

**– గంధే ॥ శోకావళి ॥ దర్వు –**

అయ్యో య్యో నా పుత్ర । ఆగమైపోతివా । చిన్నిబాల । శత్రులు యెవ్వరైనా । యెత్తుక పోయిరా । చిన్నిబాల । పగవారు యెవ్వరైనా పట్టి ద్రంచెనా నిన్ను । చిన్నిబాల । లేకలేకను నీవు । ఒక్క కుమారుడవు। చిన్నిబాల । కంటికి రెప్పవలె । కాపాడు కుంటిరా । చిన్నిబాల । ఈ రాజా వైభవము । ఇక నాకు వలదురా । చిన్నిబాల । నిన్ను కన్నులతో మేము । ఏన్నాడు జూడలే । చిన్నిబాల । నాతో మాట్లాడవా । నాయన నీవింక । చిన్నిబాల । తండ్రి నీ జననీ ఇది విన్నా । యెంత శోకించునో । చిన్నిబాల । యాధరణీ యెర్రంబెల్లి దాసుడు కవిజేయా । చిన్నిబాల । మారసుందరుడు । మరి ఉగ్ర గౌడింకా । చిన్నిబాల ।

**– సంధి వచనం –**

అవి ఈటుల గంధేశ్వరా మహారాజు దుఃఖించినంతలో చెలికత్తెలు వచ్చి రత్నవతీ దెల్పగా –

**– చెలికత్తె వచనం –**

అమ్మ । రత్నావతి । నీకుమారుడు । లేడంటా ఆ యేడాంతస్తుల మేడపైనా  పవ్వలించగా యెక్కడనో వెళ్ళిపోయాడంట –

**– రత్నావతి–దర్వు –**

అయ్యో నాదు పుత్ర నీవు । అవనిలో ఎటుబోతివో ॥ అ ॥ నిన్ను విడిచి నేను ఒక్క నిముషముండగా లేనురా ॥ ని ॥ నాదుపుత్ర మమ్ము విడిచి । మాయమై పోతివా ॥ నా ॥ యిప్పటికే నూరేండ్లు నీకు । నిండి యుండెనా తనయారో ॥ ఈ ॥ అమ్మ యని పిల్చుటకు అవనీలో యెవ్వరున్నరురా ॥ అ ॥ కలలోన శివుడొచ్చి । ఫలమిచ్చిపాయెరా ॥ క ॥ శివుని కరుణ తప్పునేమో । చిన్నినాదు పుత్రుండా ॥ శి ॥ బ్రహ్మదేవుడు నొదుట వ్రాసెనా । యెడబాటవుతందుకు ॥ బ్ర ॥ దారుణీశ్రీ యెర్రంబెల్లి । ధామకరుణ నున్నదట్టె మారసుందరుడు గౌడు । మదితో నిన్ను దలిసెరా ।

**– రూపవతి ॥ గంధే ॥ రత్నవతి ॥ వాదం – దర్వు –**

రూపవతి : వందనములు తల్లీ । నన్ను మన్నించుమా ॥ అత్తగారూ
॥ నేను చేయని నేరము । జేసినటులాయెను ॥ అత్తగారూ ॥

రత్నవతి : యెవ్వరొచ్చియు సుతుని । యెత్తుకపోయిరి ॥ రూపవతి ॥
మాయజేయువారు । యెవ్వరైనా వచ్చిరా ॥ రూపవతి ॥

రూపవతి : యే మాయచేతను । యెవ్వరు రాలేదమ్మా ॥ అత్తగారు ॥
నేను యేకర్మ మెరుగను । యెటు జెప్పుదునమ్మా ॥ అత్తగారు ॥

గంధే : తేనె నాకియు నీళ్ళు । దాగిన విధంబాయె ॥ రూపవతి ॥
నీవు అతుకుల మాటలు । అతివేణి జెప్పెదవ్ ॥ రూపవతి ॥

రూపవతి :మీరు యెన్ని మాటలన్నా । యేమిజెప్పగ లేను ॥ మామగారు ॥
నాకు తల్లిదండ్రులు మీరే తగ బాంధవులు మీరే ॥ మామగారు ॥

రత్నవతి : అతిరూపవతినీవిట్లు । అనుట ధర్మమగునా ॥ప్రాణనాథా॥
దేవియందున నేరము । యేమిలేదు సుమ్మి ॥ప్రాణనాథా॥

గంధే : యేమిసేయుదు సుతుని । యెటుల మరుసుదాము ॥ ప్రాణనాయకి ॥ నీ ఇష్టమెటులుండే నెలతారో ఇప్పుడు ॥ ప్రాణనాయకి ॥

రత్నవతి : పోయినా మన సుతుడు । తిరిగి వద్దునేమో ॥ ప్రాణనాథా ॥
కోడల్ని మనమింక । కొట్టితిట్ట వలదూ ॥ ప్రాణనాథా ॥

గంధే: రావమ్మా కోడలా । ఓ ముద్దు ఓ బాల ॥ రూపవతి ॥ కోడలవు నీవు గావు । కొడుకువే నీవమ్మ ॥ రూపవతి ॥

రూపవతి : మీరు జెప్పిన మాట । నేను కాదందునా ॥ అత్తగారు ॥
ధరణీలో నేనింక । ధన్యురాలనైతి ॥ అత్తగారు ॥

గంధే: యెడంతుస్తుల । మేడ । మీద నీవుండమ్మ ॥ రూపవతి ॥
రక్షకభటుల వర్గము । మేటిగా బెట్టెదా ॥ రూపవతి ॥

రూపవతి:ధరణీ యెర్రంబెల్లి । దాముడేబ్రోచుగా ॥ మామగారు ॥
కరుణతో ఉగ్రయ్య । గౌవుడు కవిజేయగా ॥ మామగారు ॥

**– రూపవతి–మాటలు –**

అత్తమామలారా । మీరన్న విధమే । ఈ యేడంతుస్తుల మేడ మీదనే । ఉంటాను మీ మాట జవదాటకుండ ।

**- గంధే ॥ వచనం ॥ -**

సరే ఎక్కుము । ఈ మేడ చుట్టు రక్షకభట వర్గంబులు పెట్టగలనూ ॥

**- సంధి వచనం -**

ఇక్కడి కథ ఇటులుండగా । దేవలోకములో । దేవకన్య । రూపవంతుని । ఏమనియనుచున్నదనగా ।

**- వాదం-దర్వు-ఆది -**

పద్మ-రూపవంతుడు

పద్మ : రాజాపుత్ర వినుమా । మరుబారికోర్వ సుమా । కలిసి మెలసియు మాటలాడుమి । కరుణజూసి సుమ్మి ॥ రా ॥

రూపవంతు : పద్మావతినీతో నేను । పంతము మాడితినీ । యెన్నిజెప్పిన వినవైతివి । ఏమిసేతుబామా ॥ ప ॥

పద్మ : జేసేదేమిటికిని నేను । జెప్పినటుల వినుమా । పువ్వుల పాన్పుపై । సరసమాడుదాము । పొందుకు ఇటురమ్మి ॥ జె ॥

రూపవంతు : పొందుజేయుటకు । నీతో పొలతి ఒప్పుకుంటె । పాలబుగ్గల దంటె చెంపలు । ముద్దు అవుబామా ॥ పొ ॥

పద్మ : చెంప ఇచ్చెదాను । నోట నదిమిపట్టు రాజా ॥ చక్కగ దేహము నదిమిపట్టుము । శాంతి గలుగు రాజా ॥ చెం ॥

రూపవంతు : దేవా యానపొందు । జే మాతరము గాదు యిందూ ॥ మధురమాయెను పాన్పులోపల । మచ్చురాల వినుము ॥ దే ॥

పద్మ: రాజావర్యా వినుమా । నాదు కోర్కె దీర్చు నీవు ॥ యేమి కోర్కెనో కోరెదవో నీవో । కోరుకొమ్ము నీవు ॥ రాజా ॥

రూపవంతు: కోమలాంగీ వినుమా । కోరినా । కోర్కెదీర్చెదవా ।
రూపవతినీ పొందు గోరితిని । నీవు దోలెదవా ॥ కో ॥

పద్మ: ఏడుగురము మేము । దేవకన్యలమో రాజా । వారము రోజు
ఒక్క దానిని । వరుసలోని గూడు ॥ ఏ ॥

రూపవంతు: ధరణీలోపలాను । యెర్రంబెల్లి । పురంబునాను । కరుణతో
ఉగ్రయ్య కవికినే । కనికరించెదానో ॥ ద ॥

**– రూపవంతుడు–పద్మ –**

వాదం – దర్వు

రూపవంతు : ఆకలి గోంటినీ । అన్నంబు బెట్టవే ॥ మోహనాంగీ॥
నాకాళ్ళు జేతులు గుంజె । కరుణ నీవు జూడవే ॥ మోహనాంగీ ॥

పద్మ : అన్నంబు పులిహోరు । అతివేగ జేసితి ॥ సుందరాంగ ॥
నీవు ఆనందముగా చాలా । అన్నంబు భుజియింపు ॥ సుందరాంగ ॥

రూపవంతు : మత్తు గప్పినారీతి । మరి నిద్ర వచ్చెను ॥ మోహనాంగీ ॥
నేను సుఖప్రాయంబుగా । పవ్వలించి యుందుగా ॥ మోహనాంగీ ॥

పద్మ : అత్తరుపన్నీరు । పాన్పందు జల్లెదా ॥ సుందరాంగ ॥
నేను విసనకర్రలా గాలి । ముద్దుగా నూపెదా ॥ సుందరాంగ ॥

రూపవంతు : యేడురోజులు గడిసె । వెలదిరోపోయెదా ॥ మోహనాంగీ ॥
నేను రూపవతినీ జూచీ నెలతారో వచ్చెదా ॥ మోహనాంగీ ॥

పద్మ : ధరణీ యెర్రంబెల్లి । పురమందు వెలసినా ॥ సుందరాంగ ॥
యా కరుణతో యా ఉగ్రగౌడు కవిజేయగా ॥ సుందరాంగ ॥

**– పద్మ వచనం –**

సరే పోవుదాము పద । నీ యొక్క పట్నం –

**- పద్మ - కందము -**

రాజపుత్రుడా చెంద్రగిరి । పట్నమిదియో । నీ సతి రూపవతి

నిద్రించు । చుండెను । మేడ మీదను నీ సతినీ కలిసిరమ్ము॥

**- పద్మ ॥ వచనం ॥ -**

రా కుమారా । నీ భార్య యేడంతస్తుల మేడ మీద । మహాగాఢనిద్రలో ఉంది - నీవు తొందరగ పోయి । కలిసిరమ్ము-

**- రూపవంతు ॥ వచనం ॥ -**

సరే । అదువిధమే యేగి వస్తాను.

సుందరీ । ఓ రూపవతి । నిద్రపొయ్యావా ఓహో । సరే నా చెలితోని । రతికెల్తాను ।

**- సంధి వచనం -**

ఇట్లు రూపవంతుడు । రూపవతిని । కలిసిన సమయంబునా । దేవకన్యలు రూపవంతుని పిలుచుట-

**- పద్మ వచనం -**

ఓ కుమారా । తెల్లవారి వచ్చింది । రమ్ము పోవుదాము । యెవ్వరన్న చూడగలరు ।

**- రూపవంతు-మాటలు -**

ఓ పద్మావతి నాభార్యతోని మాట్లాడలేదు అంతా నామాయ మంత్రంబేగదా ।

**- పద్మ ॥ వచనం ॥ -**

ఔను అంతా । నామాయ మంత్రమే పదా । పోవుదాము । దేవలోకమునకు ॥

**– సంధి వచనం –**

అంతలో రూపవతి । మేల్కొగాంచినా । తర్వాత । ఏమనుచున్నాది –

**– రూపవతి–గీతం –**

చెలియారో వినవమ్మా । చెప్పెద నొకమాట నళినాక్షి నా కడుపు । లావాయెనమ్మా । యేమిసేయుదు దైవమా । యెందుబోదు ।

**– చెలికత్తె । రూపవతికి । వాదం । దర్వు –**

చెలి : కడుపులావాయెనని । కరుణతో నడిగేవు ॥ రాణిగారు ॥
నీ కడుపులో పిండంబు కనబడుచున్నాది ॥ రాణిగారు ॥

రూపవతి: అనరాని మాటలు । అంటారు యెందుకే ॥ చెలియలారా ॥
నా పతిలేని గర్భంబు । పరగనేటులాయె ॥ చెలియలారా ॥

చెలి : కడుపులో పిండంబు । కదిలినటుల ఉందా ॥ రాణిగారు ॥
కాంతా గర్భమైతి । కదిలి తిరుగు పిండంబు ॥ రాణిగారు ॥

రూపవతి: ఎడమ నుండి కుడికి । వెలది దిరుగుచునుండే ॥ చెలియలారా ॥ గర్భమైతేను పిండము । కాంతరో దిరుగా ॥ చెలియలారా ॥

చెలి : అవునమ్మా పిండము । అల్లాడు కడుపులో ॥ రాణిగారు ॥
పతిలేని గర్భంబు । పరగ నీకెటులాయె ॥ రాణిగారు ॥

రూపవతి: యెక్కడి గర్భిణి । యెక్కడి మాయనే ॥ చెలియలారా ॥
నా పతి లేకను నేను । పరగ దుఃఖించుచుంటె ॥ చెలియలారా ॥

చెలి : రాజుకు ఈ వార్త । రయముతో దెలిపెము ॥ రాణిగారు ॥
ఇట్లు ఊరుకున్న మాతలలు । ఉరిదీసి కట్టును ॥ రాణిగారు ॥

రూపవతి: పుట్టరాని జన్మ । పుట్టితి పృథివిలో ॥ చెలియలారా ॥
ఆ బ్రహ్మదేవుడు వ్రాత । బావుగెట్లు వ్రాసెనో ॥ చెలియలారా ॥

చెలి : రాజు భార్యవు నీవు । న్యాయంబుగాదమ్మ ॥ రాణిగారు ॥
పరపురుషులెవ్వరైనా । పరగ వచ్చిరాదియ ॥ రాణిగారు ॥
రూపవతి: ధరణీ యెర్రంబెల్లి । దాసుని సాక్షిగానే ॥ చెలియలారా ॥
వేరే పురుషుని మొఖము । వెలది నాకెందుకే ॥ చెలియలారా ॥

**– రూపవతి–వచనం –**

చెలిమణులారా । యే పరపురుషుడు రాలేదు – నా కెందుకే । నా భర్త లేడని దుఃఖించుచుంటిని ॥

**– చెలికత్తె ॥ వచనం –**

సరే । యిప్పుడే వెళ్ళి । రాజుగారి తోని చెప్పి వస్తము । లేనిచో మా తలలు తీయగలడూ –

చెలి : రాజేంద్రా పదివేల సమస్కారములు । నీ యొక్క కోడలు । గర్భవతి అయినాది –

గంధే : ఏమి ॥ రూపవతి ॥ గర్భవతి అయ్యాదా –

**– గంధే ॥ మంత్రి ॥ వాదం – దర్వు – ఆట –**

గంధే : నా సుతుడు లేడాయె । గర్భిణి యెటులాయె ॥ మంత్రివర్యా ॥
యేడంతస్తుల మేడ । చుట్టు కాపలాయుండే ॥ మంత్రివర్యా ॥
మంత్రి :కత్తి పైరలు చుట్టు । కావలి యుండిరి ॥ రాజవర్యా ॥ వారు ఎట్లు వచ్చెనో మాయకారి । మా మేడకు ॥ రాజవర్యా ॥
గంధే : యెంత మాయలాడి । యెట్లు గర్భము జెందే ॥ మంత్రివర్యా ॥ వేరే మాయ కానివి జూసి । సుతుని మాయం జేసే ॥ మంత్రివర్యా ॥
మంత్రి : రాజు వంశంబునా । ఇట్లు । యెవ్వరు జవలేదు ॥ రాజవర్యా ॥
చాలాలేని నిందేయు వచ్చె । రూపవతియుతోను ॥ రాజవర్యా ॥

గంధే : నిందే మోయవచ్చె । నిట్టి రూపవతితో ॥ మంత్రివర్యా ॥
నేడు పాపమనక దాన్ని । పట్టి ద్రుంచవలెరా ॥ మంత్రివర్యా ॥
మంత్రి :ఏమి సేయుదాము । ఎటు దోసకుండెనూ ॥ రాజవర్యా ॥
నాకు యాజ్ఞ యివ్వు రాజా । పోయి వచ్చెదాను ॥ రాజవర్యా ॥
గంధే : పాపిష్టి దాని మొఖము । మనము జూడరాదు ॥ మంత్రివర్యా ॥
యాధరణీ యెర్రంబెల్లె దాసుడు । కవిజెయ్యా ॥ మంత్రివర్యా ॥

**– సంధి వచనం –**

అని రూపవతి వద్దకు రాజు వచ్చి । ఏమనుచున్నడనగా ।

**– గంధే ॥ రూపవతి ॥ వాదం ॥ దర్వు –**

గంధే : యెంతటి దుర్మతివే నీవు । ఏమనందునేను । నీచెంతకు వేరే చోరుడొచ్చెనా బుద్ధిలేదే నీకు ॥ యెం ॥
రూపవతి : మామరోయిటు వినుమా । నన్ను కరుణజూడు సుమ్మా । వెక్కస మాటలు యెన్ని బలిజన యేమిసేతు నేను ॥ మామ ॥
గంధే : జేసింది యేమికను । సుతుని । మాయము జేసినావు । మాయలాడివై । మాకు సుతుని । ఎడబాపినావే ॥ జెం ॥
రూపవతి: మామగారు వినుమా । మాయాదులా నేను । నేర్వలేదు ॥ నిద్రలో ఉండగా సవతి యెవ్వరో తీసుకెళ్ళినాది ॥ మా ॥
గంధే : తనయుడు లేకున్న గర్భము । యెటులాయెను వినవే ॥ కండ్ల మదముచే మాటలాడెదే కరుణజూడపోవే ॥ త ॥
రూపవతి: అత్తమామలును । మీరుండగ । దిక్కుయెవ్వరు నాకు ॥ వసుధ లోపల మిమ్ముల మించిన । ఆత్మ లెవ్వరయ్యా ॥ అత్త ॥
గంధే : కొడుకు పోయినంక కోడలవు । ఉండి యేమిమింకా ॥ నిందే జేస్తివి రాజా । వంశంబుకు । నిన్ను ఉండనివ్వా ॥ కో ॥

రత్నవతి: నీ తల్లిదండ్రులును రూపమని । పేరు బెట్టినారు ॥ కదరు
లేకను వన్నెకు దగ్గ । పనులు నేర్చినావు ॥ నీ ॥
గంధే : తలారివాండ్లనురా మంత్రి । త్వరగను బిలిపించి । అడవి
లోపల తలను నర్కనీ । ఆడ ఇచ్చెదానూ ॥ త ॥
రూపవతి: ధరణి లోపలాను । యెర్రంబెల్లి పురంబునాను మార
సుందరుడు । మరి ఉగ్రయ్యను । మరి కవిజేయగను ॥ ద ॥

**– రత్నవతి–రూపవతి–గంధే –**

వాదం – దర్వు – ఆట

రత్న : నాచిన్ని పుత్రుని । మాకెడబాపియు ॥ రూపవతి ॥ సుతుడు
బోయ్యనా పిదప । గర్భిణీ యెటులాయె ॥ రూపవతి ॥
రూపవతి : మీ పాదముల సాక్షి । యేపాప మెరుగను ॥ అత్తగారు ॥
మీరు యేమి జేసినగాని । దిక్కు యెవ్వరు లేదుగా ॥ అత్తగారు ॥
గందే : దిక్కులేదని ఇంకా । ధీరతో బలికేవా ॥ రూపవతి ॥ నేను
మన్నించి యడిగితె । మరి సుతుని జూపవు ॥ రూపవతి ॥
రూపవతి : యెచట ఉండనీ నేను । యేమని దెల్పుదు ॥ మామగారు ॥
నా ప్రాణనాథునిబాయ । ప్రాప్తంబా నాకింక ॥ మామగారు ॥
రత్నవతి: నీ తలను బోయెగడియా । త్వరలోన వచ్చెనూ ॥ రూపవతి
॥ మేము యెన్ని విధంబుల వేడినా । అడిగినా దెల్పవు ॥
రూపవతి ॥
రూపవతి: నేనుజచ్చిన పిదప । యిక యేమిజేసేరు ॥ అత్తగారు ॥
యా ధరణీ యెర్రంబెల్లి । దాసుడు కవిజేయా ॥ అత్తగారు ॥

**– గంధే–మాటలు –**

మంత్రివర్యా । ఈ మగుననీ । వృక్షమునకు । కట్టివేయుము । తలారి వాండ్లను త్వరగా । బిలిపించుము ॥ దీని తలను ఖండించటానికి ॥

**– మంత్రి ॥ వచనం –**

సరే అదు విధమే రాజేంద్రా । యేగిరమ్మంటాను ।

**– సంధి వచనం –**

అని మంత్రి వెళ్ళి తలారి వాండ్లను పంపించుట ।

**– తలారి ॥ కార్తికేయుడు ॥ రా ॥ దర్వు –**

తలారినే కార్తికేయుడా । నే తలలును నర్కేటివాడరా యెందరొచ్చిన గాని । వెరుపుజెందక నేను । తలలు ఖండించెటి । తలారి వాడరా ॥ త ॥ తలారి వాడనీ జెప్పితె । జనము తల్లాడ మల్లాడ మౌవుదురు । మానవులెవ్వరు నన్నుజూసినగాని । యెక్కడెక్కడనో పారిపోయేరురా ॥ త ॥ దండి బలాఢ్యుడ వినరా । దోదండ పరాక్రుడ గనరా ॥ యెందరు రాజులు యెన్ని జెప్పిన గాని ॥ అన్యాయమెరుగక తలలు ఖండించెదా ॥ త ॥ కార్తికేయుడని యందురూ । నన్ను కరిన వీరుండనీయందుంచు ధరణీ యెర్రంబెల్లి పురమందు వెలసినా ॥ కరుణతో యా ఉగ్రగౌవుడు కవిజేయాగ ॥ త ॥

**– కార్తికేయుని–మాటలు –**

వరే । నా నామధేయం । తలారి కేయుడను । గంధేశ్వర మహారాజు। రమ్మన్నడంట ॥ పోయివస్తాను ॥

కార్తి ॥ రాజేంద్రా పదివేల నమస్కారములు నన్ను రమ్మన్న పనిఏమి–

**– గంధే ॥ వచనం –**

కార్తికేయుడా । చల్లగ వర్ధిల్లు । దీర్ఘసుఖీభవ । నా కోడలైన రూపవతినీ । నరయడవిలో । తల నర్కి రావలెను ॥

**– కార్తి ॥ గంధే ॥ వాదం ॥ దర్వు –**

కార్తి : చెయ్యరాని నేరంబు । యేమి జేసెనయ్యా ॥ రాజవర్యా ॥
ఆమె వంతు బాపుటకు । వరుస ఏమిటయ్యా ॥ రాజవర్యా ॥

గంధే : భరితెగింది యాడది । ఔవు గర్భము దాల్చె । కార్తికేయుడా ॥ దాని మొఖము జూడగరాదు । మోసంబు జరిగేను ॥ కార్తికేయుడా ॥

కార్తి : అబ్బబ్బాయీ మాట । చెవులాతో వినరాదు ॥ రాజవర్యా ॥
మన వేరే రాజులు విన్నా వెక్కిరింతురు చాలా ॥ రాజవర్యా ॥

గంధే : కరుణజూడక దాన్ని । ఖండించిరావలే ॥ కార్తికేయుడా ॥
నీవు కోరిన వరంబు । కోరికతో ఇచ్చెదా ॥ కార్తికేయుడా ॥

కార్తి : యెక్కడుండే బాల । వేగిరమున దెలుపు ॥ రాజవర్యా ॥
చాలా అవనీలో యిటువంటి । అతివ నుంచరాదు ॥ రాజవర్యా ॥

గంధే : మాయలాడి నీతో । మరియెన్ని జెప్పినా ॥ కార్తికేయుడా ॥
కరుణజూడక దాన్ని । ఖండించి । రావాలే ॥ కార్తికేయుడా ॥

కార్తి : ధరణీ యెర్రంబెల్లి । పురమందు వెలసినా ॥ రాజవర్యా ॥
మీ యాజ్ఞ మీరక దాన్ని । అవనీలో నరేంద్ర ॥ రాజవర్యా ॥

**– కార్తికేయుడు ॥ వచనం –**

సరే రాజేంద్రా ॥ మీ యాజ్ఞ ప్రకారమే ॥ పోయి నర్కినం ॥

**– గంధే ॥ వచనం –**

సరే వెళ్ళి రమ్ము । ఇదిగో బహుమతి ॥

**– కార్తికేయుడు ॥ వచనం –**

యే । రూపవతీవి నీవేగా । నడువుము । రూపవతి ॥ వ ॥
కార్తికేయుడా । ఏమి సంగతి ।

**– కార్తి ॥ రూపవతి ॥ వాదం ॥ దర్వు ॥ జుల్వ ॥ ఆట –**

కార్తి : నడువు నడువవే బాల । నీవు నట్టయడివికి యాల । నయముగ నన్నిక । నట్టడివి లోపల । తలను ఖండించగ । ధరణీలో వచ్చితి ॥ న ॥

రూపవతి : మా అత్తమామలతోను । నేను మాట్లాడి వచ్చెదానో । యెవ్వరు దోలించిరి వేగిరమున నిన్ను । నా తలను దీయుటకు న్యాయంబుగాదయ్యా ॥ మా ॥

కార్తి : మీ అత్తమామలతోను । నేను యాజ్ఞ తీసుకవచ్చినాను । పతిలేని గర్భంబు ఏలాయె నీకికా । నాతోను జెప్పుమీ నేను వదలనేను ॥ మీ ॥

రూపవతి : యేడంతస్తుల మేడ మీద ॥ మేమిరువురము పవళించి యుంటిమిగాదా । నిద్రాలో నా భర్త । మాయమైపాయె। ఇది ఏమి । మాయెనో । ఈట్లు గర్భంబు జెందా ॥ యె ॥

కార్తి : ధర్మశాస్త్రము । జెప్పబోకు । మా । నిన్నుదయాజూసినే విడిసే వాడానా । ఎన్ని జెప్పిన గాని । ఒప్పను నీ మాట । పన్నుగ నీ తల పరగ ఖండించెదా ॥ ధర్మ ॥

రూపవతి : దిక్కులేనిదాననయ్యా । నేను దీనురాలను బ్రోవుమయ్యా । కన్నతండ్రివే నీవే । కాపాడు । మ్రొక్కేదా । నీకన్నా ఎక్కువ యెవ్వరు యాడవిలో ॥ ది ॥

కార్తి : తలారి । కార్తికేయుడను । నేను రాజులు మెచ్చినవాడను । రాజులు నన్నుదోలే తలను నర్కుమని । ధరణీ యెర్రంబెల్లి దాముని నమ్మినా ॥

**– కార్తికేయుడు ॥ వచనం –**

రూపవతీ నడువుము తొందరగా పోవుదాము ।

**– రూపవతి ॥ కార్తికేయుడు ॥ వాదం ॥ దర్వు –**

రూపవతి : నడువచేతను గాదు ॥ కారండ యడవిలో ॥ కార్తికేయుడా ॥
నా కాళ్ళకు ముండ్లీరిగ ।కడుపునొప్పులాయెనూ ॥ కార్తికేయుడా ॥

కార్తి : రాజు కడుపులోన । నయముతోబుట్టెయు ॥ రూపవతి ॥
నీవు కారండ యడవీలో । కన్నీరు దియ్యకు ॥ రూపవతి ॥

రూపవతి: రాళ్ళుదాకియు కాళ్ళ । వేళ్ళలో రక్తంబు ॥ కార్తికేయుడా ॥
నీతోడ బుట్న చెల్లెలననుకొమ్ము నన్నింకా ॥ కార్తికేయుడా ॥

కార్తి : అవునమ్మా నీ మాట । అవనీలో నిజమేను ॥ రూపవతి ॥
నీవు చేయరాని నేరంబు । జేసినందుకు విడవా ॥ రూపవతి ॥

రూపవతి : కాళ్ళకు మ్రొక్కెదా । కఠినంబు వదులయ్యా ॥ కార్తికేయుడా ॥
ఈ కారండ యడవిలో । గని నన్ను విడువుమి ॥ కార్తికేయుడా ॥

కార్తి : అడవి లోపల నీవు । ఆగమైపోయేవు ॥ రూపవతి ॥
నీవు నిండు గర్భవతివి । నిన్ను వుంచవలెనమ్మా ॥ రూపవతి ॥

రూపవతి: కన్నతండ్రి వలె । కనిపెంచి నావమ్మ ॥ కార్తికేయుడా ॥
నీకు మణిహారములు అదిగో । మరి నీవు గైకొమ్ము ॥ కార్తికేయుడా ॥

కార్తి : వేరే పట్నం నీవు । వేగ వెళ్ళిపోమ్ము ॥ రూపవతి ॥ యాధరణీ
యెర్రంబెల్లి దాసుడు కవిజేయా ॥ రూపవతి ॥

**– కార్తికేయుడు ॥ వచనం –**

అమ్మ । రూపవతీ । నీవు ఇచ్చుట నుండి వేరే పట్నంకు । వెళ్ళిపొమ్ము । నేను పోయి వస్తాను.

**- రూపవతి ॥ వచనం -**

సరే । అదువిధమే । అన్నయ్యా వెళ్ళి రమ్ము ।

**- రూపవతి ॥ శోకావళి ॥ దర్వు ॥ ఆట -**

జగదాంబా నన్నేల రావా । ఈ జగములు సవరించలేవా । భగవతీ నీసాటి ॥ బాణుచంద్రలు లేరు నీసాటి దైవంబు । నాకు యెవ్వరు లేరు ॥ జగ ॥ నీసాటి వారలు లేరు । యెంత వెదకినా । యక । దొర్కబోరు । బాసురముగ నన్ను । బౌవుగేలుకోవమ్మా । మోసంబు దొలగించి ॥ బాట నడిపించుతివా ॥ జగ ॥ చూపులునివేమాయమ్మా నన్ను రక్షించలే వామాయమ్మా । రేపుమాపులేకను । పాపాల నడుమను। అఖండజ్యోతివైదీపమై యుండవే ॥ జగ ॥ త్రిమూర్తుల మాతవమ్మా ॥ మాయసారాదుల క్షమించవమ్మా సామాన్య మనరాదు । సకల లోకముల । నీ మహత్యము చేత నిర్మలమాయెను ॥ జగ ॥ లోకమాతవు తల్లివమ్మా ॥ నన్ను జోకతోడుత నేలుకోవమ్మా । ధరణీ యెర్రంబెల్లి । దాసుదుగ్ర గౌడు కరుణతో కవిజెయా । కదిలిరావె తల్లి ॥ జగ ॥

**- రూపవతి ॥ వచనం -**

ఆహా జగదాంబా మేదారి పట్టి పోవుదు గదా ॥

**- భోగముసాని అనగా ॥ సౌందర్యవతి ॥ ప్రవేశం -**

కం ॥ శ్రీశారదాంబా దేవాకి । దాసురాలనై నీకు శరణు జేతు । ధరణీలో తల్లి । దోషంబులన్ని ద్రుంచవే । వాసిగా జగదాంబా నీకు । వందనము ।

**- తెర లోపల ॥ దర్వు -**

భోగము సౌందర్య । వతియందురు నన్ను ॥ చెలియలారా ॥ నేను అటలుపాటలు । అతివేగనాడెదా ॥ చెలియలారా ॥ నే కన్నుల కాటుక ।

కడుమొప్పుదిద్దియు ॥ చెలియలారా ॥ నాకు వేళ ఆయె అని । యెదురింకజూసెరు ॥ చౌల నేను మణిహారముల పేర। మెడ యందు దాల్చి ॥ చెలియలారా ॥ యాధరణీ యెర్రంబెల్లి। పురిమందు వెలిసినా ॥ చెలియలారా ॥యా దాసుడుగ్రా గౌడు కరుణతో కవిజేయా ॥ చెలియలారా ॥

**– తెరవెళ్ళుట–దర్వు –**

వనితా తెర వెడెలె దాననోయమ్మా। నా వార్త నీకు వడిగ వినవింతు ముద్దులగుమ్మా। మల్లెలుమొల్లలు మంచి సంపెంగలు। కోమలాంగినే కొప్పునాబెట్టియు ॥ వ ॥ చెలియా వేశ్య కులము మాదోయమ్మా। బంగారుతీగే। గాజులు చేతులకు దొడిగితినమ్మా। రాజుల సభలో నాట్యంబు సలిపేటి। వేశ్యకులము మాది। వెలదిరో వినగదే ॥ వ ॥ ధరణీ యెర్రంబెల్లిలోన వెలసీ యా దాసుడైనా। ఉగ్ర గౌడు నీమదిలో నేనుదలసీ। మారసుందరుడు। మరి కవిజేయగా। సరూగుణ వచ్చితి। సన్నుతాంగీరో ॥ వ ॥

**– సౌందర్యవతి ॥ మాటలు –**

చెలిమణి నా నామధేయము। భోగము సౌందర్యవతి యంటారు। నేను రాజుల వద్ద నాట్యంబు సలిపేటి దానను–

**– చెలికత్తె ॥ మాటలు –**

ఓ సౌందర్యవతి । నీ కొమార్తె నా । చిత్రరేఖ, నిన్న మద్యాహ్నం మరణించాది –

**– సౌందర్యవతి మాటలు –**

యేమి । నా చిత్రరేఖ । మరణించాదా । ఆహా ॥

**– సౌందర్యవతి ॥ గీతం –**

ఆహా పరమేశ్వరా। యేమి సేయుదు నేను బిడ్డయగు చిత్రరేఖ నిడిసి। యెటుల జీవించగలనూ। భువిలో నేను ॥

**– సౌందర్యవతి ॥ వచనం –**

సరే। నా బిడ్డ చిత్రరేఖను। కాష్టము బెట్టె। దానము చేయగలను–

**– సౌందర్యవతి ॥ శోకావళి ॥ దర్వు –**

అయ్యో నా పుత్రి చిత్రరేఖ। హతమైపోతివా ॥ అ ॥ నీవు లేని వెడల నేను। నెటుల జీవింతునే ॥ నీ ॥ వృద్ధురాలనైతి నేను। ముద్ద యెవ్వరు వేతురే ॥ వృ ॥ కాష్టమందు బెట్టె నిన్ను। కాల్చెదా యీవేళనే ॥ కా ॥ అమ్మలారా అక్కలారా। అన్నలారా మీరేనా ॥ అ ॥ పుత్రికి నేను దూరమైతి। చిత్రరేఖకు నెడునో ॥ పు ॥ దానధర్మము జేయుడింకా। దండిగానా పుత్రికి ॥ దా ॥ కాష్టములో బెట్టి నేను। కాల్వబోవుచున్ననో ॥ కా ॥ ధారుణిశ్రీ యెర్రంబెల్లి। దాసుడు కవిజేయగా ॥ దా ॥ కరుణతో యా ఉగ్రగౌడు। కవియు మాపై వ్రాయగా ॥ క ॥

**– సంధి వచనం –**

ఇట్లు సౌందర్యవతి బిడ్డని। కాష్టములో బెట్టి కాల్చుచుండగా। రూపవతి అదేగాజూసి। కాష్టములో బడిచస్తననీ। వచ్చుచుండగా। జూసే సౌందర్యవతి ఏమనుచున్నాదో।

**– సౌందర్యవతి ॥ రూపవతి ॥ వాదం ॥ దర్వు –**

సౌంద : చోరులు యెవరన్న। తరుముక వచ్చిరా ॥ చిన్నిబాల। లేక
కారండ అడవిలో। ఆగాము అయితివా। చిన్నిబాల।

రూపవతి : ఏమని నీతాని। యెటులను జెప్పుదు। అమ్మవేగా।
నాతోని పనిఏమి। పడనిమ్ము కాష్టములో। అమ్మవేగా।

సౌంద: యేరాజు బిడ్డవో । యెవ్వరు నీ తల్లిదండ్రి । చిన్నిబాల । నీవు
రాజుల బిడ్డ వలె । రమణీరో ఉన్నావు । చిన్నిబాల ।
రూపవతి: కష్టసుఖములు నీతో । జెప్పగ లేనమ్మా । అమ్మవేగా ।
నేను దీనురాలనై అడవి దిరుగుచుంటి । అమ్మవేగా ।
సౌంద: నా పుత్రి కష్టంబు । నయముతో వినుపింతు । చిన్నిబాల ।
నా పుత్రి అనుకోని । నయముగా నిన్ను బ్రోతు । చిన్నబాల ।
రూపవతి: దిక్కు లేని దాని । చక్కగ నన్ను జేస్తె । అమ్మవేగా । నిన్ను
మ్రొక్కెద యెప్పటికి । చక్కని తల్లిరో । అమ్మవేగా ।
సౌంద: కన్నబిడ్డ వోలె । కాపాడుకుందునే । చిన్నిబాల । నీకున్న
గర్భమునింక । పన్నుగ యెలబోతు । చిన్నిబాల ।
రూపవతి: నవమాసములు నిండే । నాకు ఈ నాటికి । అమ్మవేగా ।
యీ భువిలో యెర్రంబెల్లి । పురమందూ । వెలసియు ।
అమ్మవేగా ।

**– రూపవతి ॥ వచనం –**

అమ్మా । ఈ నాటికి నాకు నవమాసములు గూడే నిండినావి । నా అదృష్టాటనికి । నీవు దొర్కినావు । తల్లి నాకు ।

**– సౌందర్యవతి ॥ వచనం –**

సరే । దానికి యేమిలేదులే – మంత్రసానిని బిలిపింపు । నీ కాన్పు చేయిస్తాము ।

**– సంధి వచనం –**

అని సౌందర్యవతి । రూపవతిని ఇంటికి తీసికొని పోగా –

**॥ దర్వు ॥**

**॥ మంత్రసాని ॥ ప్రవేశం ॥**

మంగళవారము । మంత్రసానిని నేను । అమ్మలారా । నేను కాన్పులు జేయుట । కలియా దిరుగుచుంటి । అమ్మలారా । ఆడపిల్ల బుట్టె । అరువై రూపాలమ్మ । మగువలారా । మొగపల్లి బుట్టితే । వరహాలు నొసగును । చెలియాలారా । నాకు మూడుశేర్లు । నా మొగనికి మూడుశేర్లు । అమ్మలారా ।

యెప్పుడు నా మొగుడు । నన్ను యెదిరే చూసును । మగువలారా । నా యిల్లు పూరిగుడిసే వంక తాటి క్రిందుండే । అమ్మలారా । శనిగలు బోడాలు । చెలి యారోలిందుయె । మగువలారా । నా మొగుడు గుండయ్య । నన్నెదిరిజూస్తుండే । అమ్మలారా । కట్టు మీదికి వచ్చి । నన్నెదిరిగి జూస్తుండే । చెలియలారా । అయిలక్క । అంజమ్మ । మొఖము జూపితీనీ నేను । అమ్మలారా । రామక్క । లచ్చుమక్క మొఖము జూపితి నేను । చెలియలారా । కాన్పుజేయుమని । ఒక్కరైనా రారేమి । మగువలారా । యాధరణీ యెర్రంబెల్లి । పురమందు వెలసినా । చెలియలారా । యా దాసుడు ఉగ్రయ్యయీశుడు । కవిజేయ । అమ్మలారా ।

**– మంత్రసాని । మాటలు –**

చెలిమణి । నాయొక్క నామధేయమైన । మంగలి వెంకమ్మ యంటారు । నా మొగని పేరు గుండయ్య నేను । మంత్రసానిని –

**– సౌందర్యవతి ॥ వచనం –**

ఓ మంగలి వెంకమ్మ । ఒక పని –

– మంగలి ॥ వచనం –

ఏమి । సౌందర్యవతి । బాగున్నావా ।

– సౌందర్య గీతం –

మంగలి వెంకమ్మ । మరి వేగ వినవమ్మా । నా బిడ్డ నిండుగర్భ వతియు నుండే । కాన్పు జేయవమ్మా । కరుణతో వచ్చియు । యేమి గోరిన యిచ్చేదాను । మేలిమితోను ॥

– వాదం ॥ దర్వు ॥ ఆట –

వెంకమ్మ ॥ సౌందర్య ॥

మంగలి : తోలుసూరి కాన్పుకు । తొంభై తొమ్మిదమ్మా । అమ్మవేగా ।
మలుసూరి కాన్పుకు । మరికొన్ని తక్కువ । అమ్మవేగా ।

సౌంద : అందుకే నీ మది । సందేశాపడవద్దు । మంత్రసాని ॥ నేను
చెప్పినట్లు నీవు । చెయవలెనంటు । మంత్రసాని ॥

మంగలి : నడుము బట్టెనంక । నానావుగా జెప్పితె । అమ్మవేగా ॥
నీవు జెప్పినట్లు । నేనట్లె జేతును । అమ్మవేగా ।

సౌంద :మొగబిడ్డ బుట్టితె । సంపేయవలెనమ్మా । మంత్రసాని ।
ఆడపిల్ల బుత్తె । అట్లె ఉంచవలెను । మంత్రసాని ।

మంగలి : చేయరాని నేరము । చెయమంటివీ । నన్ను । అమ్మవేగా ।
నా మొగడు గుండయ్య । నన్నెదిరిసూస్తడు । అమ్మవేగా ।

సౌంద :చంద్రహారముల పేరా । చెలియా నీకిచ్చేదా ॥ మంత్రసాని ॥
నీ మొగడు గుండయ్య । నిన్ను సూసి మురుసునూ ॥ మంత్రసాని ॥

మంగలి: ఆ పిల్లా మొఖముజూస్తె । అదిక జాలి గలిగే । అమ్మవేగా।
ఈ సంగతి వేరే । జనులకు దెలియొద్దు । అమ్మవేగా ।

సౌంద: తప్పుజేయుమని । తరుణిరో జెప్పుదా । మంత్రసాని ।
యా గొప్ప యెర్రంబెల్లె । గౌవుడు రాయగ కవికి । మంత్రసాని।

**– సౌందర్యవతి ॥ వచనం –**

అమ్మ । తప్పుజేయుమని । నేను యెవ్వరికన్నా చెప్పగలనా ।
అది తప్పుగాదు ।

**– మంగలి ॥ వచనం –**

సరే । చెస్తానులె । పదపోవుదాము ।

**– రూపవతి ॥ గర్భవేదన –**

వాదం – దర్వు

రూపవతి ॥ మంత్రసాని ॥

రూపవతి : తాళలేనిక మంత్రసాని । నొప్పులధిక మాయెను పువ్వుబోణి।
తాళలేనమ్మా తల్లిడిల్లితిని । జూడరే నన్నిక కన్నతల్లి వలె ।
తాళ ।

మంగలి : గడియా ఆగవే చిన్నిబాల । నీ గండంబు కడతేరుమిలా ।
దేవాదేవా యని । నోట దబ్బీమీ తల్లీ । దూలానున్నా తాడు ।
గట్టెగా బట్టుకో ॥ గడి ॥

రూపవతి : ఆడజన్మము యెత్తరాదు । యెప్పటికైనా । ఈ కష్టంబును
రాకూడదూ । యెడమ పక్క పిండము । కుడికి దిరుగుచు
నుండే । కడుపులో గంతులు । వేసినట్లులాయెను ॥ అడ ॥

మంత్ర : ధరణీ యెర్రంబెల్లి యందూ । యా దాసుడు కవిజేసే
ముందూ । మారసుందరుడు । మరి । ఉగ్రగౌడింకా । కోరి
కవిజేయగా। కండ్లు మూసుకోతల్లి ॥ ద ॥

**– మం(త్రసాని ॥ వచనం –**

అమ్మా । యేడువకుము । దేవుడా దేవుడా అనుము –

**– సంధి వచనం –**

యిట్లు రూపవతికీ । (ప్రసవించిన పిల్లవాని మం(త్రసాని తీసుకపోయి । ఒక పుట్టపై పరుండబెట్టియు వచ్చి । ఏమనుచున్నదనగా ।

**– మం(త్రసాని వచనం –**

ఓ రూపవతి । యెంత పాపిష్టిదానవూ గనుక । నీకు అందుకే రుబ్బు రాయ్యి పుట్టెనాది –

**– రూపవతి ॥ వచనం –**

అమ్మా । నా చెవిలో పసిబాలుని । రోదన వినిపించింది । మీరు రుబ్బురాయి అంటారేమి –

**– సౌందర్యవతి ॥ మాటలు –**

ఓ పాపిష్టుదానా । నీకు పొట్టి బట్ట ఇచ్చినదాననూ । నిన్ను నేను ఆదుకున్నదాననూ నామీద నిందబెట్టుచుంటివా । ఛీ నోరుముయ్యవే రూపవతి ।

**– రూపవతి ॥ శోకావళి ॥ దర్వు ॥ ఆట –**

పతి లేని సతినైయితి నేను । రౌతు రుబ్బురాయ్యిగనుట అయ్యోనూ । సుతుడు జన్మించినా । సుఖపడుదు ననుకుంటి । గా యిట్టె నేను రౌతును గనుట నామె ॥ ప ॥ దైవమా మిడియేమి మాయా । దేవుడెట్లు జేసెనో దెలియాదాయె । యెవ్వరి తల్లిదం(డ్రుల । యెడబాపియుంటినో । పాదుగా నాకిట్టి కష్టంబు వచ్చెనూ ॥ ప ॥ ఓ పార్వతి నన్ను(బ్రోవు । శంఖుశరణ నన్ను కరుణజూడు దీనురాలను నేను । దక్క యెవ్వరు స్వామి । నీల కందర ఇందు । ఓ పాలలోచనా ॥ ప ॥ నేరామేమియునే

జేసితి । నాదు తల్లిదండ్రుల నెడబాసితి అత్తమామలకును । దూరమైతి ॥ ప ॥ ముక్కంటి నీవే దిక్కంటి । దీనురాలను బ్రోవుమంటే దాసురాలను నేను । దయరాదా నాపైనా । నీవు బ్రోవకుండినా । దిక్కు యెవ్వరు స్వామి ధరణీ యెర్రంబెల్లిలోనా । మా దాసుదు కవిజేసే చానా । మారసుందరుడు । మరి ఉగ్రగౌడింకా కరుణతో కవిజేయ । కష్టంబు గలిగెదు ॥ ప ॥

**– సంధి వచనం –**

పుట్టపై పరుండబెట్టి పోయిన బాలుని । పుట్టలో ఉన్న నాగేంద్రుడు । తీసుకవచ్చి । కాళికగుడిలో పరుండబెట్టిపోయెను ।

**– గంధేశ్వర మహారాజు ॥ మాటలు –**

ఆహా । నా కుమారుడు । పోయిన వెంటనే । కోడలు గర్భవతికాగా । కటి కిల పిలిపించి  తలను నర్కిస్తి । ఆనాటి నుండి నేను కాళికా దేవి పూజ జేస్తుంటె । యిప్పుడు యాల్ల అయ్యినాది । పూజకు పోవలెను–

**– గంధే ॥ కాళికాదేవిని పూజించుట ॥ దర్వు –**

దేవి । కాళికాదేవి । దేవి నన్నుబ్రోవా ॥ దే ॥ దేవాదేవీ నాకు దర్శన మొసగుమి ॥ భావజాకారివి । పరమపావిత్రిది ॥ దే ॥ అంబా నిన్ను నమ్ముకున్నా । యాత్మయందునా ॥ అం ॥ బింబా ముఖినాను । బిర్దు నోసంగుమి । అంబార వేణీరో । బహుగుణశాలిని ॥ అం ॥ శాంతి నీకాంతీ వెలుగు సకలము ఓ గాలి ॥ శాం ॥ ధరణి యెర్రంబెల్లి దాసుడు ఉగ్రయ్య । మురయుచు ఈ కవి ముదములో ఏలాగ ॥ దేవి ॥

**– గంధే ॥ మాటలు –**

ఆహా । ఇది యేమిమాయ । చిన్నబాలున్ని ఇక్కడ ఉద్భవించి నాది । కాళిక దేవి నాకొమారుడుని నొసగినాది । ఈ బాలున్ని యెత్తుకోని

పోయి । సాదగలనూ । నేను బాధలు పడగ దొరికేను ఇతని పేరు మదన శేఖరుడని పేరుబెట్టి । పిల్వువద్దును ।

**– మదనశేఖరుడు ॥ ప్రవేశం –**

కం ॥ శ్రీరామాయని । యాత్మయందునా । నారాయణ
వాసుదేవా । నళినదళాక్షా । క్షీరా పయోనిధి । నామాన
మారంతిన్ । మీ పాదముల యెప్పుడు । సరూగుణ
పూజించుచుండి । స్వామి యిదియే ।

**– తెర లోపల ॥ దర్వు ॥ ఆట –**

శ్రీ కైలాస నివాసా । సింధు గాంభీరుడా । దేవాదేవా । ఓ నాగకంకణ దేవా । నందివాహనబ్రోవు । దేవాదేవా । కైలాసనివాసా కారుణ్యసాగరా । దేవాదేవా । ఓ గంగ జటాధారా । గౌరి మనోహరా । దేవాదేవా । యాధరణీ యెర్రంబెల్లి । పురమందు వెలసినా । దేవాదేవా । యా కరుణతో ఉగ్రయ్య గౌడు కవిజేయాగ ॥ దేవాదేవా ॥

**– తెరవెళ్ళుట ॥ దర్వు ॥ ఆది –**

రాజా మదనుడరా । క్షత్రియ మహా । రాజా బాలుడరా । రాజా రాజా మహారాజులు । బొగడగ । ఈ సమయంబున । ఈట కరుదెంచితి ॥ రాజా ॥ వీరుడను వినరా । రణరంగ మందు శూరుడను గనరా । మేటిధీరుడను । యెదనీ లోపల । లేరురా నా సాటి । వారలు పృథివిలో ॥ రాజా ॥ సాటిలేరురా । విలు విద్య యందూ । మేటినీ వినరా । వదులక శుత్రుల । మదయణగించెటి । కదన రంగమున । గణ భుజబలుడను । రాజా । ధారుణియందూ । యెర్రంబెల్లి పురంనందూ । మర్వక వీరాంజనేయులను దలసియు । కరుణతో ఉగ్రయ్య । గౌవుడు కవిరాయగా ॥ రాజా ॥

**– మదనుని మాటలు –**

వరే సేవక । నాయొక్క నామధేయమైన । మదనశేఖరుడని యంటారు । నా తల్లి రత్నావతి । నా తండ్రి గంధేశ్వరా మహారాజు । నేను నా తండ్రి వద్దకు పోవువాడను ।

**– మదనుని ॥ కందం –**

వందనములు జనక । వాంఛతోడ । దెండబున ఒక్క కోర్కె
గలిగియు మిమ్ముల జూడగ వస్తి । మేదినిలో ॥

**– గంధే ॥ మదనశేఖర –**

వాదం ॥ దర్వు

గంధే : తనయా ఏమి కోరికె గలిగె । నీకు నీ తండ్రి నడుగుట నాయె । వినయము తోడుగ । విన్నవించర బాలా ॥ త ॥

మదన: జనక నీతోడ తెలిపెదాను । నా మనమున ఒక్క కోరికే విను । పనిబూనినే విన్నవించగావచ్చితి ॥ జ ॥

గంధే : బాలకా నీవు చిన్నవాడవు । యేమికోరికే గలిగిందొచ్చినావు। నా ముద్దుకొమారా । నాతోని దెలుపరా ॥ బా ॥

మదన: వేటాకు బోవగాను । నాకు వేడుకగలిగెను నేడు । నాదు కోరికకు తండ్రి । కాదనీ సెలవివ్వు ॥ వె ॥

గంధే : బాలక పసిబాలుడవురా । నీవు వేటలాడట యేమిరా । యెవ్వరు జెప్పిరి నీకు । వేడుకతో దెలుపరా ॥ బా ॥

మదన: ధరణీ యెర్రంబెల్లిలోనా । నాకు మదిలో గలిగెను నానా । కరుణతో యా ఉగ్రగౌడు కవిజేయగా ॥ ద ॥

**– గంధే ॥ మదన ॥ రత్నావతి –**

వాదం ॥ దర్వు ॥ ఆట

గంధే : నీ మాట చిత్తంబు । మరి నాకు దోసెరా । చిన్నిబాల । నీవు వేటాడబో వలదు । అవనీ బాలులతోను । చిన్నిబాల ।

మదన : ఆ మాట అనవలదూ । అరుదుగా దోలించు । కన్నతండ్రి । నేను వనములో మృగముల । వధ జేసివచ్చెదా । కన్నతండ్రి।

రత్నావతి : పసిబాలునికి యెవ్వరో । పరగ నేరిపించిరి । ప్రాణనాథా । మన చిన్నిబాలునికి । వేటాడ భ్రాంతిగలిగే ॥ ప్రాణనాథా ॥

మదన: అమ్మరో నీ వింక । అటు అనబోకమ్మా । కన్నతల్లి । నాకు యెవ్వరు జెప్పగ లేదు । మది కోరిక గలిగెను । కన్నతల్లి ।

గంధే : వలదనీ జెప్పితె । జిద్దు జేసెదవేరా । చిన్నిబాల । నీవు మంత్రి కోమారునితో । మరి వేగపొయిరమ్ము । చిన్నిబాల ।

రత్నావతి: నిన్ను జూసెదనుగ । నిముషముండగ లేము । చిన్నిబాల । నీవు ఆలస్యంజేయా । అతివేగరమ్మిక । చిన్నిబాల ।

మదన: ధరణీ యెర్రంబెల్లి । దాసుడు కవిజేయా । కన్నతల్లి । మార సుందరుడు । మరి ఉగ్రగౌడింకా కన్నతల్లి ।

**– గంధే వచనం –**

సరే । మంత్రీ కొమారుని । తీసుకొనిపోయి । త్వరగ తిరిగి రమ్ము । నీకిదే సెలవు కొమారా ।

**– మదన ॥ వచనం –**

సరి యే । జనక పోయివస్తాను –

**– సంధి వచనం –**

యిట్లు మదనశేఖరుడు । మంత్రికొమారుని తీసుకొని వేటలాడుట–

## – మదనశేఖరుని దర్వు –

వేటలాడగా వేటాడుదమురా । ఓ మంత్రివర్యా । జగములో పేరుగాంచుదాముర । గరగరలాడేటి । గండు మృగముల । గుట్టల వలెను గూర్చెద మిప్పుడూ ॥ వేట ॥ సింహగజముల ద్రుంచితీమిరా । మనుబోతుదుప్పల । మదమణగించితిమి చూడరా । మదము చేత బల్లూకములోచ్చెను । బాణాస్త్రముచే బడవేసితిమి । వేట దీర యెర్రంబెల్లిలో వెలసితిరా । దాసుడు ఉగ్రగౌవుడు మాపై కవిజేసెనురా । కోరిక మీరగ । గారయాడవులు । మరినేదిరుగగా । మొరయు వేడలితి ॥ వేట ॥

## – మదన గీతం –

మంత్రివర్యా వినుమా । మాతంగి పట్నం । చూచుచుండగా యెంతో చోద్యంబుగా ఉంది । చుట్టుజూడగయింక । జండ గోపురములు । అది అదిగో మేడపైనున్న అతివతోగూడనీ । జన్మమేలా ।

## – మదన వచనం –

మంత్రివర్యా । ముందు అవనిలో యెవ్వరో । అడిగి రమ్మి ।

మంత్రి : సరే పోయి తెలుసుకుంటాను –

అమ్మాయి యెవరు మీరు । మీకులమేమిటి–

సౌంద : అయ్యా । మేము భోగము వాండ్లము–

మంత్రి : అమ్మ మీ ఇంట్ల ఉన్న అమ్మాయి యెవ్వరు –

సౌంద : ఆమె నా బిడ్డ । చిత్రరేఖని యంటారు –

మంత్రి: సరే । ఈ మాట మారాజుతో జెప్పి వస్తాను–

మంత్రి: రాజా । వారు భోగము వాండ్లటా । పోయి వస్తవా–

మదన: సరే నీవు ఇచ్చుటనే యుండుము –

మదన: ఓ భోగము రంగసాని । ఒక విచారణ అడుగవలెనా ॥

సౌంద: రాజా । అడుగుము । తప్పేమి ।

**– మదన ॥ సౌందర్య ॥ వాదం ॥ దర్వు –**

మదన: నీ యింటిలో ఉన్న । వనితా యెవ్వరమ్మా ॥ రంగసాని ॥
నీవు నాతోని దెల్పవే । నే కంట గాంచితి ॥ రంగసాని ॥

సౌంద: నా చిన్నిబిడ్డయ్యా । చిత్రరేఖ పేరు ॥ రాజవర్యా ॥ నీవు
పనిబూని యడిగినా । పని ఏమో దెల్పుడి ॥ రాజవర్యా ॥

మదన: నీయొక్క పుత్రిపై । నాకు ప్రేమగలిగే ॥ రంగసాని ॥ నీవు
యేమి అడిగినాగాని । కోర్కెతో ఇచ్చెదా ॥ రంగసాని ॥

సౌంద :వేవేల వరహాలు । యింపుతో ఇచ్చేవు ॥ రాజవర్యా ॥ నీవు
సందేహము లేక । సరూగుణ దెల్పుమి ॥ రాజవర్యా ॥

మదన : అందుకు నీమది । సందేహపడవలదూ ॥రంగసాని॥ నీకు
పదివేల వరహాలు । పరగాను ఇచ్చెదా ॥ రంగసాని ॥

సౌంద :నా బిడ్డ చిన్నాది । శోకించునో యేమో ॥ రాజవర్యా ॥
చాలా శోకమొందినగానీ దిగులుజెందవలదు ॥ రాజవర్యా ॥

మదన : రాత్రి మధ్యాహ్నంబున । రయముతో వచ్చెదా ॥ రంగసాని ॥
నీవు అన్ని నీతులు జెప్ప । ఆ చిన్నిబాలకా ॥ రంగసాని ॥

సౌంద :ధరణీ యెర్రంబెల్లి । దాసుడుగ్రా గౌడ ॥ రాజవర్యా ॥
కరుణతో కవిజేయా । కాంతా కన్ని జెప్పుదూ ॥ రాజవర్యా ॥

**– సౌందర్యవతి వచనం –**

సరే । నేను అన్ని నీతులు చెప్పగలను నీవు । రాత్రి వేళ రమ్ము –

**– మదన వచనం –**

సరే । పోయి వస్తాను

**– సౌందర్యవతి ॥ రూపవతి ॥ వాదం ॥ దర్వు –**

సౌంద :రాజొచ్చె యాల్లాయె । రమణిరో పోవమ్మా । బాలా । చింతయాలా ।

రూపవతి : రాజుతో మనకేమి । సంబంధమున్నాది తల్లి । దెల్పుమల్లి ।

సౌంద :ఒక్క నాటికి పది । వరహాలు ఇచ్చునట తల్లి । మెచ్చుమల్లి ।

రూపవతి : తనువు బోయినగాని । తరుణిరో ఆపని నేను । జేయాలేను ।

సౌంద :యెవరబ్బా సొమ్మని । వెలదిరో నీవు అన్నావు చెప్పులావు ।

రూపవతి : పొయ్యేండపోయెదా । పొలతిరో నన్ను కొట్టబోకు । తిట్టరాకు ।

సౌంద :చెప్పిన పనులన్ని । తప్పక జేయాలెబాలా । చింతయేలా ।

రూపవతి : నీ కాళ్ళకు మొక్కితి । కరుణించిననూబ్రోవమ్మా ఓ యమ్మా।

సౌంద :ధరణీ యెఱ్రంబెల్లె । దాసుడు కవిజేయగాను ॥ వేడ్కతోను ॥

**– సంధి వచనం –**

వీళ్ల గొడవ ఇట్లు ఉండగా । మదన శేఖరుడు । అర్ధరాత్రి సమయమున । భోగము వారి యింటికి । ప్రయాణమౌవుట–

**– మదన వచనం –**

ఓహో । అర్ధరాత్రిగావచ్చెనూ । నేను ఇప్పుడే భోగము వారింటికి । పోవుదుగాక ।

**– సంధి వచనం –**

అంతలో పార్వతి పరమేశ్వరుడు ఆవు ల్యాగ అయ్యి దారికి అడ్డముగ । పరుండెను

లేగ : అమ్మ యెవ్వడో దుర్మార్గుడు । నా తోక తొక్కి పోవుచున్నాడు.

ఆవు : బిడ్డా వాడు పాపిష్టి వాడు । కన్నతల్లి ప్రేమించబోవుచున్నాడు । నీ తోకను దగ్గెరికి గుంజుకొమ్ము ।

మదన : యేమీ విచిత్రంగా ఉన్నదే । ఆవులు మాట్లాడగలదా । సరే
నా జనకుని వద్దకు పోయి అడుగుతాను ।

**– గంధే ॥ మదన ॥ వాదం ॥ దర్వు –**

గంధే : ఏమి కోరిక గలిగే నీకు । వేగదెల్పు నాకు । వెతకుబోవగ
నీవు పుత్రకా । యెవ్వరన్నా తిట్టినారా ॥ ఏ ॥

మదన : అడివి దిరిగినాను నాయినా । అన్ని జూసినాను । నామనస్సు
లోపల చింతగలిగేనే । మరలి వచ్చినాను ॥ అ ॥

గంధే : చిన్నబాయె మొఖము । బాలకా । కాంతి లేకపాయె ।
యెవ్వరేమనిరి నాదు పుత్రకా । నాకు దెల్పి తండ్రి ॥ చి ॥

మదన : ఎవ్వరు దిట్టలేదు నన్ను । యేమి దోసకుండే ।
నా తలిదండ్రులు యెవ్వరోగాని । నాకు దెల్పుమయ్యా ॥ ఏ ॥

గంధే : చిత్రమాయెనురా । చిన్ని తనయా యాడుకుంటారు । వెడుక
తోడుత । యెడబాపుటకైయి । యెవ్వరు దెల్చినారు ॥ చిత్ర ॥

మదన : నిజము దెల్పకున్నా తండ్రి । నిన్ను ద్రుంచెదాను నాయ
ఖడ్గమున నిన్ను ఇప్పుడే । బలియు యిచ్చెదాను ॥ నిజ ॥

గంధే : నా కొమారుడవు గాను । నయముగ వినవయ్యా । కాళికా
దేవియు గుడి లోపలా । నాకు దొరికినావు ॥ నా ॥

మదణ : ధరణీ లోపలాను । యెర్రంబెల్లి పురంబునాను । కరుణతోడుగ
ఉగ్రగౌవుడు । యింకా । కవియుజేయగాను ॥ ద ॥

**– మదన వచనం –**

మంత్రి ఆ భోగము రంగసానిని ॥ తొందరగా బిల్వనంపు

మంత్రి : ఓ రంగసాని । మా రాజు కొమారుడు రమ్మన్నాడు ।

సౌంద : యెందుకయ్యా । వస్తున్నాను పదా ।

సౌంద : రాజేంద్రా ఏమిటి । నన్ను రమ్మన । కారణమేమిటి ।

**– మదన ॥ సౌందర్య ॥ వాదం ॥ దర్వు ॥ చెల్తి –**

మదన : రంగసానిరో దెలిపెద వినవే । నీ ఇంటిలో ఉన్న వనితా యెవ్వరో దెలుపవేమే । మిత్ర సారసాక్షిరో నిజముగ జెప్పుము । ఒప్పకున్నా నిన్ను క్షణములో ద్రుంచెదా ॥ రంగ ॥

సౌంద: కారండమడి వినుండి ఈటకు । ఆగామయ్యు రాగా । కాపాడి యుంటి నేను బాగ । మిత్ర నిండు గర్భవతి యగుటయు జూసియు । సాకారము చేసాదుకుంటీనీ ॥ కా ॥

మదన: పుట్టినా బాలుడెక్కడబాయె । పువ్వుబోణి జెప్పవే । అబద్ధమాడ కుండగనే । మిత్ర అతివరో దెల్పవే । అతివేగంబునా । అబద్ధమాడినా । అతివా ద్రుంచెదను ॥ పు ॥

సౌంద: మొగబిడ్డ బుట్టితెనేను । మంత్రసానీతోని జెప్పితి జంపి రమ్మనుచు । మిత్ర ధరణీ యెర్రంబెల్లి దాసుడు ఉగ్రయ్య । మురయుచు రాకమి ముదముతో పలికి–

**– సౌందర్యవతి ॥ వచనం –**

సరే మంత్రసానినీ బిల్వమా మంత్రీ ।

మంత్రి: సరే అలాగానే పిలుసుకొస్తాము–

మంత్రి: ఓ మంత్రసాని । మా రాజకొమారుడు । రమ్మన్నాడు తొందరగా ।

మంత్రసాని: యెందుకయ్యా, వస్తాను పద ।

మంత్రి: రాజేంద్ర । యేమో పిలిచారట యెందులకు ।

**- మదన ॥ మంత్రసాని ॥ వాదం ॥ దర్వు ॥ ఆది -**

మదన : మంగలి మంత్రసాని వినవే । పుట్టిన బాలుని । మరి ఏమి జేసితివి గనవే । బాలుల ద్రుంచుట బామరో నీకిది । మేలుగా నీకిది మరి । ధర । మౌవునా ॥ మం ॥

మంత్ర : బాలుని జంపు మనుచు రాజా । రంగసానీ । జెప్పెను అట్లె నేను ఓప్పుకుంటె రాజా । చంపుట చేతులు రాక పాయెను । పుట్టపైనా పరుండ బెట్టితీ ॥ బా ॥

మదన : భామలారా మిమ్ముల నేను । బందిఖానాలోన బెట్టి బాధించెదానో । తల్లిపిల్లల యెడబాపుటకై । తరుణులారా మీరు । బదురుకుందిరా ॥భామ॥

మంత్ర : ధరణి శ్రీ యెర్రంబెల్లిలనా । దాసుడు ఉగ్ర గౌవుడు కవిజేసే మాపై । మారసుందరుడు । మాపై వ్రాయగా । కరుణతోడదీ కాళ్ళకు మొక్కెదా ॥ ద ॥

**- మదన వచనం -**

చీ॥ దుర్మార్గులారా । మీరు ఇరువురు । బందిఖానలో ఉండుపొండి । అమ్మాయి యిటురమ్ము ।

**- మదన ॥ రూపవతి ॥ వాదం ॥ దర్వు -**

మదన : ఏరాజు బిడ్డావు । యేపట్నంరా మీది । అమ్మవేగా । నీ తల్లిదండ్రుల పేరు । తగనాకు దెల్పమ్మా । అమ్మవేగా ।

రూపవతి : మహేంద్రగిరి పట్నం । మహేంద్ర మహారాజు । చిన్ని బాల । నా నోదుటనూ యా బ్రహ్మ । ఈ వ్రాత వ్రాసెను । చిన్నిబాల ।

మదన: పరిణయమాడినా । పతియు ఉన్నడా లేడా । అమ్మవేగా । నీ యత్తమామలు । ఉన్నరా లేరమ్మా । అమ్మవేగా ।

రూపవతి: నా యత్తమామలు । నాకు ఉన్నరయ్యా । చిన్నిబాల ।
గంధేశ్వర మహారాజు । గనుడు మా మామయ్యా । చిన్నిబాల ।
మదన: నీ యత్తపేరేమి । నీ పేరు ఏమమ్మా । అమ్మవేగా ।
నీవు అనుమానము లేక । అతివేగమున దెల్పు । అమ్మవేగా ।
రూపవతి: నా యత్త రత్నావతి । నా పేరు రూపవతి । చిన్నిబాల ।
నిద్రాలో నా భర్త । మాయమైపోయెను । చిన్నిబాల ।
మదన: ధరణీ యెర్రంబెల్లి । పురమందు వెలసినా । అమ్మవేగా ।
యా దాసుడు యా ఉగ్రగౌవుడు కవి జేయాగ । అమ్మవేగా ।

**– మదన శేఖరుని మాటలు –**

అహ । ఏమి సేయుదు గదా । ఈమె నాకన్న తల్లి యానీ నాకు తెలియాలేక నేను అర్ధరాత్రి సంభోగమునకు పోయితి గదా । ఈమె నన్ను గర్భమందున కన్నతల్లి । నేనిపుడు కాళికాదేవి పూజ జేసి । నా తప్పని । నేనే నీరోపించగలనూ ।

**– మదన శేఖరుడు ॥ కాళికా దేవిని పూజించుట ॥ దర్వు ॥ ఆట–**

జయ కాళిదేవి । నన్ను బ్రోవుమి । జయ సూత్రదారి । బావ మందు నా నిన్ను బాగుగ గొనియాడితి । పాయక నీ యొక్క భక్తులగనవమ్మా । జయ । కృపజూడవమ్మా । కాళికాదేవి । భక్తులనమ్మా । మెప్పుగెర్రంబెల్లి । గొప్ప ధైర్యశాలి । తప్పక యా ఉగ్రగౌవుడు కవిజేయాగ ॥ జయ ॥

**– కాళికాదేవి ప్రత్యక్షమై జెప్పుట –**

ఓ గంధేశ్వరా నీ కొమారుడై రూపవంతుడా । దేవకన్యలు దేవలోకమునకు తీసుకపోయిరి । యెదురోజుల ఒక్కసారి వారు  యిమామ చెంత నీ కోడలికి గలిపిరి. రూపవతికి

గర్భిణి అయ్యేను । రూపవంతుని కొడుకు మదన శేఖరుడు । అతిరూపవతి మదన శేఖరుని తల్లి ।

గంధే: ఓ తల్లి కాళికాదేవి । ఈ బాలుని గుడిలో యెవ్వరో పరుండ బెట్టిరి । నీ గుడికి యెట్లు వచ్చెను ।

**– కాళికాదేవి మాటలు –**

ఓ రాజేంద్రా మీకుమారుని । నాగేంద్రుడు । నా గుడిలో పరుండ బెట్టి పోయెను । నా కొడుకు రాచాలండె । నీ కోడలు సోమవారము రోజున । దేవకన్యల పూజ జేయవలెనూ । అటుపిమ్మట దేవకన్యలు వచ్చి । నీకు ఏమిగావాలనని అడుగుతారు । ఈ రూపవతి పతి గావలెనని యడుగవలెను । వారు నీకొమారుని ఇచ్చెదరు । ఈ విభూతి పండూ నీవద్ద ఉంచుకొనుము । మీరు చాల ఆనందముగా ఉండగలరు । ఎల్లకాలము సుఖప్రయాంగా ।

**– గంధేశ్వర వచనం –**

సరే । అదు విధమే తల్లి । చెప్పిస్తను నా కోడలు రూపవతితోటి అమ్మ వింటున్నావు గదా ।

రూపవతి : సరే మామయ్యా । దేవకన్యల పూజా ప్రతి సోమవారము తప్పకుండ జేస్తాను ।

**– రూపవతి ॥ మదన ॥ వాదం ॥ దర్వు –**

రూపవతి : రారా నను గన్నతండ్రి । నా చిన్నితనయా । పుట్టెదు ఆపదలో । మునిగి తేలొచ్చి ॥ రా ॥

మదన : జననీ నీ పాదములకు । వందనములు జేసెదాను । కరుణతో మన్నించవమ్మా । కన్నతల్లి మ్రొక్కెద ॥ జ ॥

రూపవతి : నీదు తండ్రి నీ యెడబాసింకా । నిందేపాలమితిరా ॥ నీ ॥
ధరణిలో అపకీర్తి పేరు మోయగ వచ్చె ॥ నీ ॥
మదన : జననీ నీ దయా కానీ । దుష్టగుణముబూనితీ ॥ జ ॥
అనరానీ వినరాని మాటలు క్షమించు ॥ జ ॥
రూపవతి : తెలిసీ నావు దెలియకారా । నా చిన్నిబాలకా దేవుడే
మన్నించు ఏడా । బాయా బ్రహ్మ వ్రాయా ॥ తె ॥
మదన : తల్లిరో చింతించబోకు । ఉల్లాసమున ఉండుమి ॥ త ॥
దిగులు మానియు తల్లి ధీరతో నుండుమి ॥ త ॥
రూపవతి : ధరణీశ్రీ యెర్రంబెల్లె । దాసుడే బ్రోచును కరుణతో యా
ఉగ్రయ్య । గౌవుడు కవిరాయగా ॥ ద ॥

**– రూపవతి ॥ వచనం –**

కోమార తెలియక । యెన్నో బలికావు నా ముందుకు । వచ్చి
అనలేదు గదా । అది అంత । ఆ వ్రాత లిఖిత –

**– రూపవతి ॥ రత్నవతి ॥ గంధే ॥ మదన –**

వాదం ॥ దర్వు

రూపవతి: అత్తమామలారా । వసుధలో మొక్కెదా ॥ అత్తగారు ॥
నేను పడరాని బాధలు । పడుట ప్రాప్తంబాయె ॥ అత్తగారు ॥
రత్నావతి: రావేనా పుత్రికా । నా చిన్ని కోడలా । రూపవతి ।
అన్యాయంబుగ నిన్ను । అడివికి బంపితి । రూపవతి ।
గంధే : ఖండించుమని నేను । కటికి బంపితి । రూపవతి । నీవు
యెన్ని జెప్పిన గాని । కనికరము జూడగా । రూపవతి ।
రూపవతి : రానున్న కష్టాలు । రాకదప్పవు దేవా । మామగారు ।
నీవు చాలగాదీనికి । దిగులు జెందవలదూ ॥ మామగారు ॥

మదన : సంతోషముగ నుండుడి । తాత అవ్వలారా । అమ్మగారు ।
యధరణీ యెర్రంబెల్లై । దాసుడు కవిజేయా ॥ అమ్మగారు ॥

**– రూపవతి ॥ మదన ॥ వాదం ॥ దర్వు –**

మదన: రానున్న కష్టాలు । రానే వచ్చెను మనకమ్మా విను మాయమ్మా
॥ రా ॥

రూపవతి : కారండ అడవిలో । ఆగమై తిరిగితి బాల । సుగుణలోల
॥ కా ॥

మదన : వంతు కోచ్చిన కర్మ । వరుసాతో జరుపాలెనమ్మ వినుమా
యమ్మా ॥ వం ॥

రూపవతి : ఇటువంటి జన్మంబు । బుట్టించె యాబ్రహ్మ నన్ను ।
ఇంకా విను ॥ ఇ ॥

మదన : దేవలోకములుండే । దేవకన్యల మాయచేత । మిటుల గాత
॥ దే ॥

రూపవతి : దేవకన్యల పూజ । తనయారో నే జేసెదాను ।
వేడ్కతోను ॥ దే ॥

మదన : ధరణీ యెర్రంబెల్లై । పురమందు వెలసినా । దేవా । బ్రోవరావా ।
॥ ద ॥

**– మదన ॥ వచనం –**

అమ్మ । అది అంత । యా బ్రహ్మ లిఖితగాని నీవు ముందు
పూజజేసి । ఆ దేవకన్యల నా తండ్రినీ ఇవ్వు మనమ్మా ।

**– రూపవతి ॥ వచనం –**

సరే । అలాగానే । నాయనా । ఆ దేవకన్యల పూజజేస్తాను ।

**– రూపవతి ॥ దేవకన్యల పూజజేయుట ॥ దర్వు ॥ –**

దేవేంద్ర సభలోన । నాట్యంబు సలిపేటి దేవా । కన్యలారా । నేను పతి లేని సతినైతి । పరగ ఈ పృథివిలో । దేవా । కన్యలారా । కరుణతో నీ పాదములకు మ్రొక్కెదా దేవా । కన్యలారా । నా పూజచేకోని నన్నాదరించరే । దేవా । కన్యలారా । యాధరణీ యెర్రంబెల్లి । దాసురాలనైతి । దేవా । కన్యలారా । వీరాంజనేయస్వామి । మరువక బ్రోవరా । దేవా కన్యలారా।

**– సంధి వచనం –**

ఇట్లు రూపవతి పూజ జేయుచుండగా । దేవకన్యలు ప్రత్యక్షమైరి ।

**– పద్మ మాటలు –**

ఓ రూపవతి నీకు ఏమిగావలెను । కోరుకొనుము నీ భక్తికి మెచ్చితిమి ।

**– పద్మ ॥ రూపవతి ॥ వాదం ॥ దర్వు ॥ ఆట –**

పద్మ : బాల నీ భక్తికి । బాగుగా సంతోషమాయె । రూపవతి । ఇలలోన నీకోర్కె । ఇంతిరో దెలుపవే । రూపవతి ।

రూపవతి : పతిభిక్షమును బెట్టి । పరగ దీవించమ్మ । అమ్మవేగా । నీవు నా కోర్కె దీర్చుమి । నన్నాదరించుమి । అమ్మవేగా ।

పద్మ : మెచ్చితి నీ భక్తి । ఇచ్చితి వరమును । రూపవతి । నీవు నిశ్చయముగా నీదు । విభునీ గైకొనమ్మ । రూపవతి

రూపవతి : ఆనందమాయెను । అమ్మరో మ్రొక్కెదా । అమ్మవేగా । యాధరణీ యెర్రంబెల్లె । దాసుడే కవిజేయా । అమ్మవేగా ।

**– రూపవతి ॥ వచనం –**

అమ్మా । నీ మాయ తెలియటానికి ఎవ్వరి తరముగాకున్నది । నేను కోరినది పతిభిక్ష ।

**– పద్మ ॥ వచనం –**

రూపవతి: నీ పతి ఇదిగో తీసుకెళ్ళుము । మేము సురల । దేవ లోకమునకు పోవుచున్నాము ।

**– రూపవతి ॥ వచనం –**

అత్తమామలారా । ఇదిగో నా ప్రాణేశ్వరుడు నేను దేవకన్యల పూజాచేసి । పతిభిక్ష కోరుకొని । తీసుకవచ్చినాను ।

**– గంధే ॥ వచనం –**

అమ్మా । నీ వంటి పతివ్రత ఈ ప్రపంచమున లేదమ్మా । నీవే గొప్పదానవు ।

**– రూపవంతుడు –**

తల్లిదండ్రులారా । మీకు పదివేల నమస్కారములు ।

**– వాదం ॥ దర్వు –**

**– రూపవతి ॥ రూపవంతు ॥ గంధే ॥ రత్న –**

రూపవతి: వందనములు ప్రాణనాథా । నీకు మొక్కెదను ॥ వం ॥
దండిగా మీ యండకు జేరితి । దయలుంచుడి నన్ను ॥ వం ॥

రూపవంతు:వర్థిల్లవే ప్రాణకాంతా । వసుధలో నీవు ॥ వ ॥ దేవకన్యల మాయచేత । ఎడబాటు గలిగేనో ॥ వ ॥

గంధే : తనయా మమ్ము । విడనాడియు నీవు ఎందుబోతివిరా ॥ త ॥ నిన్ను జూసినంతలో మది । నిమ్మల మాయెరా ॥ త ॥

రూపవతి : నొొదుట వ్రాసిన వ్రాత । యెవ్వరు । తుడువరు మామ
॥ నో ॥ మరి దేవకన్యలు మమ్ము ఇట్లు జేసిరి ॥ నో ॥
రత్న : రారా నన్ను గన్న తండ్రి । రూపవంతుడా ॥ రా ॥ యెన్ని
రోజులాకు నిన్ను జూడగలిగితిరా ॥ రా ॥
మదన : కన్న తల్లిదండులారా । గోనువందనము ॥ క ॥ కరుణతో
దీవించరమ్మ । కన్న పుత్రుడానా ॥ క ॥
రూపవతి : ధారుణిశ్రీ యెర్రంబెల్లె । దాసుడే యేలు ॥ ద ॥
కరుణాతో యా ఉగ్రగౌడు । కవి వ్రాయగనో ॥ ద ॥

**ఓం నమః శ్శివాయః**

**–సంపూర్ణము–**